కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ సోమవారం 21 అక్టోబర్ 2024
సంపుటి: 14, సంచిక: 201, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## వైసీపీ ఎమ్మెల్సీపై కేసు నమోదు



**రాయచోటి అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** వైసీపీ ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖనమ్‌పై తిరుమలలో కేసు నమోదైంది. ఆమెతో పాటు చంద్రశేఖర్, ఆమె పీఏ కృష్ణతేజపై బెంగళూరుకు చెందిన శశికుమార్ కేసు పెట్టారు. బ్రేక్ దర్శనంతో పాటు వేదాశీర్వాదం కోసం 65 వేలు తీసుకుని మోసం చేశారని శశికుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సీఆర్పీఎఫ్ పాఠశాల వద్ద పేలుడు

### దర్యాప్తు ప్రారంభించిన ఢిల్లీ పోలీసులు



2



## నేటి నుండి గ్రూప్-1 పరీక్షలు

### 2011 సంవత్సరం తరువాత జరుగుతున్న గ్రూప్ -1 పరీక్షలు

**విద్యార్థులు ఆందోళన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం**

**పరీక్ష కేంద్రాల వద్ద భారీ భద్రత ప్రత్యేక బస్సులు**

**హైదరాబాద్ అక్టోబర్ 20 (నిఘా న్యూస్)** తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలకు భారీ భద్రత ఏర్పాటు చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. అభ్యర్థుల ఆందోళనతో అలర్ట్ అయిన అధికారులు. నేటి నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1:30 తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి అనుమతి ఉండదు. దివ్యాంగులకు ప్రత్యేకంగా గంట పాటు అదనపు సమయం కేటాయించనున్నారు అధికారులు. పరీక్ష హాల్, పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే బయోమెట్రిక్ కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 31,383 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలుస్తోంది. మేడ్చల్ గ్రూప్-1 పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ విధించనున్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దీనికోసం 46 పరీక్షా కేంద్రాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ఏర్పాట్లు, పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. 2011 సంవత్సరం తర్వాత గ్రూప్ -1

..మిగతా 2లో

## చట్టబద్ధమైన నిర్మాణాలను... కూల్చేది లేదు



### చెరువులకు సమీపంలోనూ.. అనుమతులు ఉన్న నిర్మాణాలు జోలికి వెళ్ళం



- ఆర్థిక మూలాలను దెబ్బతీయడానికి బీఆర్ఎస్ బీజేపీలు కుట్రలు
- చెరువులు కుంటలను కబ్జా చేసినవారికి 'హైడ్రా' ఒక భూతం
- హైడ్రా మూసీ పునరుజ్జీవం వేరువేరు.. హైడ్రా కూల్చివేతలకు తాత్కాలికంగా బ్రేక్
- రియల్ ఎస్టేట్‌పై సీఎం కామెంట్స్.. కూల్చివేతలపై 'హైడ్రా' కీలక ప్రకటన
- సీఎం ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంటుందన్న రంగనాథ్

**హైదరాబాద్ అక్టోబర్ 20 (నిఘా న్యూస్)** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీయడానికి, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక మూలాలను అస్థిరం చేయడానికి బీఆర్ఎస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. శనివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వ స్థలాలను, చెరువులను, కుంటలు, నాలాలను కబ్జా చేసినవారికి 'హైడ్రా' ఒక భూతం లాంటిదన్నారు. వారి పట్ల ఒక హైడ్రా అంకుశంలాగా పని చేస్తుందని స్పష్టం చేశారు. హైడ్రాపై కొందరు పనిగట్టుకొని అసత్య ప్రచారం చేస్తున్నారని రేవంత్ మండి పడ్డారు. హైడ్రా, మూసీ పునరుజ్జీవనం వేర్వేరు అంశాలని అన్నారు. ఇప్పటివరకు మూసీ పరిసరాల్లో కూల్చివేతలే జరగలేదని, హైడ్రా అటువైపు వెళ్ళనే లేదని అన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు తమ ఫామ్ హౌజ్‌లను కాపాడుకోడానికే పేదలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన నిర్మాణాల జోలికి వెళ్లకుండా హైడ్రాకు ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. తాజాగా సీఎం రేవంత్ కామెంట్స్, ఆదేశాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చట్టబద్ధమైన అనుమతులతో వెంచర్లు ఏర్పాటు చేసుకున్నవారు హైడ్రా కూల్చివేతలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. చెరువులకు సమీపంలో అనుమతులు ఉన్నా, నిర్మాణాలు కూల్చివేస్తారని హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. చెరువులకు సమీపంలో

..మిగతా 2లో

## కాంగ్రెస్.. బీఆర్ఎస్ విధానాలు ఒక్కటే

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ అక్టోబర్ 20 (నిఘా న్యూస్) హిందూ నిరసనకారులపై లాఠీచార్జీ సహించరానిదని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇద్దరి విధానాలు ఒక్కటే అని కిషన్ రెడ్డి అన్నారు. అన్యమతస్థుల ప్రార్థనాలయాల్లో శబ్దాలు పోలీసులకు, సీఎంకు వినిపించవా? గుడిపక్కనే అంతమంది క్లాసుల పేరిట ఉంటే పోలీసులేంచేస్తున్నారు. వీకీపీడీయా, గూగూల్ ద్వారా సమాధానాలు

..మిగతా 2లో

## మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో... త్యాగాలకు సిద్ధమైన కాంగ్రెస్

**మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటుపై తగ్గిన కాంగ్రెస్**

**మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో గతంలో కంటే తక్కువ సీట్లలో పోటీ**



**న్యూఢిల్లీ అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ఇటీవలే జరిగిన హరియాణా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో దెబ్బతిన్న కాంగ్రెస్, మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటుపై ఆచితూచి వ్యవహరిస్తోంది. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల్లో బీజేపీని నిలువరించేందుకు తక్కువ సీట్లలో పోటీకి సిద్ధమవుతోంది. అలాగే బీజేపీని ఢీ కొట్టే వ్యూహాలను సిద్ధం చేస్తోంది.

**తక్కువ సీట్లలో పోటీ**

మహారాష్ట్రలో ఉన్న 288 సీట్లలో గతంలో హస్తం పార్టీ 125 సీట్లు ఆశించింది. అయితే హరియాణా,

..మిగతా 2లో

## హెల్త్‌కేర్ హబ్‌గా ప్రసిద్ధి చెందుతున్న కాశీ

### శంకర కంటి ఆసుపత్రి సహా పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రధాని మోదీ



**వారణాసి అక్టోబర్ 20 (నిఘా న్యూస్)** ప్రధాని నరేంద్ర మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటిస్తున్నారు. అక్కడ శంకర కంటి ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ఈ ఆసుపత్రి వారణాసి సహా ఈ ప్రాంతం సమీపంలోని అనేక మంది ప్రజల జీవితాల్లోని చీకటిని తొలగించి. వారిని వెలుగులోకి తీసుకువెళుతుందని అన్నారు. ఈ ఆసుపత్రి వృద్ధులకు కూడా సేవలందిస్తుంది. పిల్లలకు కూడా వెలుగునిస్తుంది. ఈ ఆస్పత్రిలో భారీ సంఖ్యలో పేదలకు ఉచితంగా వైద్యం అందించనుంది. ఈ ఆసుపత్రి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను తీసుకొచ్చింది.కాశీ ఎప్పటి నుంచో మతం, సంస్కృతికి రాజధానిగా గుర్తింపు పొందిందని

..మిగతా 2లో

## రిస్క్ తీసుకుంటేనే విజయాలు దాసోహం అవుతాయి



### ధైర్యం, త్యాగం విలువల గురించి తెలుసుకోవాలి

### ఐఎస్‌బీ లీడర్ షిప్ సమ్మిట్‌లో సీఎం రేవంత్

**హైదరాబాద్ అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ఎంతటి గొప్ప నాయకుడికైనా ధైర్యం చాలా ముఖ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాయకుడిగా ఎదగాలంటే తెలివితేటలు, నైపుణ్యం, కష్టపడి పనిచేయడంతో పాటు కొన్నిసార్లు అదృష్టం కూడా అవసరమని అన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఐఎస్‌బీ లీడర్ షిప్ సమ్మిట్ ప్రారంభం కాగా ముఖ్య అతిథిగా సీఎం హాజరయ్యారు. అనంతరం మాట్లాడిన ఆయన రాజకీయాల నుంచి తాను నాయకత్వం అంటే ఏంటో తెలుసుకున్నానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన వారసత్వం ఉందని చెప్పారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి నాయకులే అందుకు ఉదాహరణ అని అని అన్నారు. ఎవరైనా సరే గొప్ప పనులు చేయడానికి రిస్క్ తీసుకోవాలని.. రిస్క్ తీసుకోకుండా కొన్ని సాధించలేమని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులుగా ఎదగాలంటే కొన్నిసార్లు త్యాగం

..మిగతా 2లో



## బోనస్ అని... బోగస్ మాటలు చెప్పిన రేవంత్

### రైతులకు అన్యాయం జరుగుతుంటే...!

**రైతు సంఘాలు ఎందుకు మూగ పోయాయి**

**కమ్యూనిస్టులు ఎక్కడ పోయారు**

**హైదరాబాద్ అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో నిర్వహించిన దసరా సమ్మేళనం అలయ్ బలయ్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లు అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని,

..మిగతా 2లో

## ఏపీలో దీపావళి నుంచి ఉచిత గ్యాస్

### ఏడాదికి మూడు వేల కోట్లతో అమలు.. మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన



**అమరావతి అక్టోబర్ 20 (నిఘా న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏపీ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న శుభవార్తను వినిపించింది. దీపావళి నుంచి ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు జిల్లా తెనాలి మండలంలోని సంగం

..మిగతా 2లో

## సాగునీటి పనులకు నిధులు

### రూ.8.97 కోట్లకు ఆమోదం



కాకినాడ అక్టోబర్ 20 (నిఘా న్యూస్) 2023లో వచ్చిన మిచాంగ్ తుపాను ప్రభావానికి కాకినాడ జిల్లాలో పలు సాగునీటి కాలువలు, కట్టలు, గేట్లు, పూడికతీత వంటి సమస్యలు ఏర్పడ్డాయి. తుపాను తగ్గిన వెంటనే ఈ నష్టానికి సంబంధించి జిల్లా అధికారులు 288 ఇరిగేషన్ పనులు వెంటనే చేయాలని ప్రతిపాదనలు అప్పటి ప్రభుత్వానికి పంపారు. నాటి ప్రభుత్వం ఆ పనులను కనీసం పట్టించుకోకుండా పక్కన పెట్టేసింది. తాజాగా ఏలేరు రిజర్వాయర్‌కు వరద వచ్చినపుడు బాధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన

..మిగతా 2లో

# హెల్త్‌కేర్ హబ్‌గా ప్రసిద్ధి చెందుతున్న కాశీ

మొదటి పేజీ తరువాయి...

ప్రధాని మోడీ అన్నారు. ఇప్పుడు కాశీ ఉత్తరప్రదేశ్ , పూర్వాంచల్ లకు ఒక పెద్ద ఆరోగ్య కేంద్రంగా ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా కూడా ప్రసిద్ధి చెందింది. కాశీ ప్రాచీన కాలం నుంచి మతం, సంస్కృతికి సంబంధించిన రాజధానిగా గుర్తించబడింది. ఇప్పుడు కాశీ ఉత్తరప్రదేశ్, పూర్వాంచల్ లకు ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా కూడా ప్రసిద్ధి చెందింది.

**కార్తీక మాసంలో కాశీ ప్రయాణం**

కార్తీక మాసాన్ని పవిత్ర మాసంగా భావిస్తారు. ఈ పవిత్ర మాసంలో కాశీకి రావడం పుణ్యం దక్కుతుందని నమ్మకం. ఈ పవిత్ర క్షేత్రంలో కాశీవాసులు ఉండటమే కాదు, సాధువులకు, పరోపకుల ఆవాసం కూడా. ఇంతకంటే ఆనందకరమైన సంఘటన ఏముంటుంది. ఇప్పుడు తనకు అత్యంత పూజ్యమైన శంకరాచార్య దర్శనం, ప్రసాదం , ఆశీస్సులు పొందే భాగ్యం కలిగిందన్నారు ప్రధాని. ఆరోగ్యానికి సంబంధించిన భారతదేశ వ్యూహంలో ఐదు స్తంభాలు ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందులో మొదటి మూలస్తంభం నివారణ ఆరోగ్య సంరక్షణ అంటే వ్యాధి రాకముందే నివారణ. రెండవది సకాలంలో వ్యాధి నిర్ధారణ,






మూడవది ఉచిత చికిత్స లేదా తక్కువ ధరలో చికిత్స, మంచి మందులు. నాల్గవది చిన్న పట్టణాలలో మంచి వైద్యం అందించడం, వైద్యుల కొరతను అధిగమించడం ఐదవది ఆరోగ్య సంరక్షణలో సాంకేతికతను విస్తరించడమని చెప్పారు. సిగ్రాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ 6700 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఇందులో 23 అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల్లో రూ.3,200 కోట్ల కంటే ఎక్కువ విలువైన 16 అభివృద్ధి ప్రాజెక్టులు వారణాసికి సంబంధించినవే కావడం విశేషం. దాదాపు రూ. 2870 కోట్లతో వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వే విస్తరణ, కొత్త టెర్మినల్ భవనం, అనుబంధ పనులకు కూడా ప్రధాన మంత్రి మోడీ శంకుస్థాపన చేశారు.




## సీఆర్పీఎఫ్ పాఠశాల వద్ద పేలుడు

**దర్యాప్తు ప్రారంభించిన ఢిల్లీ పోలీసులు**

**న్యూఢిల్లీ అక్టోబర్ 20 (నిఘా న్యూస్)** ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలోని సీఆర్పీఎఫ్ పాఠశాల వెలుపల పేలుడు సంభవించింది. ఆదివారం ఉదయం భారీ పేలుడు శబ్దం వినిపించింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ పాఠశాల గోడ సమీపంలో పేలుడు సంభవించింది. బాంబు పేలుడు జరిగిన వెంటనే భారీ పొగలు కూడా కనిపించాయి. ఈ ఘటన తర్వాత ఆ ప్రాంత ప్రజల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చెరుకుని మంటలు అదుపు చేసింది. ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో విద్యార్థులు ఎవరూ స్కూల్‌కి రాలేదు. లేకుంటే ప్రాణ నష్టం జరిగేదని చెబుతున్నారు. పేలుడు సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం కూడా ఘటనాస్థలికి చేరుకుంది. పేలుడు కారణంగా సమీపంలో పార్క్ చేసిన వాహనాలు, ఇళ్ల అద్దాలు కూడా పగిలిపోయాయి. సిఆర్‌పిఎఫ్ పాఠశాలకు సమీపంలో చాలా దుకాణాలు ఉన్నాయని, అందువల్ల సిలిండర్ పేలుడు ఫలితంగా ఈ పేలుడు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. సంఘటనా స్థలానికి క్రైమ్ టీమ్, ఎఫ్‌ఎస్‌ఎల్ టీమ్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లను రప్పించారు. క్రైం సీన్‌ను సీజ్ చేశారు. అగ్నిమాపక దళం బృందం సంఘటనా స్థలంలోనే ఉంది. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## కాంగ్రెస్.. బీఆర్ఎస్ విధానాలు ఒక్కటే

మొదటి పేజీ తరువాయి...



రాయాలా? నిరుద్యోగులు, విద్యార్థులతో మాట్లాడరెందుకు? పరీక్షల్లో ఒకే విధానం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. నిరుద్యోగ యువకులు గత వారం రోజులుగా అశోక్ నగర్ లో నిరసన కార్యక్రమాలు చేపడితే సీఎం మాటలు చేతలు దాటుతున్నాయే తప్ప సచివాలయం గేటు దాటటడం లేదని, నిరుద్యోగ, రైతాంగ, పేదలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు, ఎన్నికలలో హామీలు ఏ ఒక్కటి సచివాలయం గేటు దాటడం లేదన్నారు కిషన్ రెడ్డి. దేవాలయంలో రక్తాభిషేకం చేస్తారా. నిరసనాకారులు టెర్రరిస్టులా అని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పూర్తి హిందూ వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నారని, వినాయక చవితి, బోనాలు, దేవీ నవరాత్రుల సందర్భంగా అనేకమందిపై కేసులు పెట్టించారన్నారు. అన్యమతస్థులకు సంబంధించిన ప్రార్థన కేంద్రాల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వస్తున్న శబ్దాలు పోలీసులకు, ముఖ్యమంత్రికి వినబడవా? కనబడవా? అని కిషన్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రల నుంచి వచ్చిన వారు అక్కడ మతప రమైన శిక్షణ పొంది హిందూ దేవాలయంపై ఒక వ్యక్తి దాడి చేస్తే ఎందుకు సీఎం, కాంగ్రెస్ పార్టీ ఖండించలేదు. అయోధ్యలో రామాలయ నిర్మాణం, అమ్మవారిని కొలిస్తే, హిందూ దేవుళ్ల పండుగలు దేవున్ని కొలిస్తే రాహుల్ గాంధీకి ఎందుకు బాధ వేస్తుంది. ముత్యాలమ్మ నిరసనకారులపై ఎందుకంత పాశవికంగా దాడి చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఒక కార్యకర్తకు 9 కుట్లు పడ్డాయి. దేవాలయ ధ్వంసం వంటి వీడియోలు చూసిన ఏ హిందువుకైనా ఆగ్రహం రాకుండా, ఆక్రోశం రాకుండాఉంటుందా? అసలు మోటివేషన్ క్లాసుల పేరుతో అంతమంది గుడిపక్కనే హిందూ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుంటే పోలీసులు, ప్రభుత్వం ఏం చేస్తుంది అశోక్ నగర్ లైబ్రరీలో సీఎం కాకముందు కబుర్లు చెప్పారన్నారు. ఇప్పుడేమో ఏకంగా లాఠీచార్జికి దిగుతారా. వారంతా మన పిల్లలే అని వారితో ఒకసారి చర్చిస్తే పోయే దేముందని వారి బాధను కూడా అర్థం చేసుకోవాలి. సీఎం తీరు చూస్తే బీఆర్ఎస్ విధానాన్ని కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తుందన్నట్లు స్పష్టం అవుతుంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో ఏ విధమైన మార్పు లేదు. బీఆర్ఎస్ కాంగ్రెస్ సేమ్ టు సేమ్ వీరి విధానాలతో నిరుద్యోగ యువత ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ధైర్యం లేకుంటే పోలీసులు వెంట బైట కెళ్లండి. వీకీపీడియా, గూగూల్ ను ఆధారంగా తీసుకొని పరీక్షలు రాయమంటారా, తెలుగు అకాడమీ పుస్తకాల జవాబులు చెల్లవంటే విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవో 29 విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. అందులో దాపరికం లేకపోతే ఎందుకు పిలిచి మాట్లాడరు' అని కిషన్ రెడ్డి అన్నారు.

## సాగునీటి పనులకు నిధులు

మొదటి పేజీ తరువాయి...



జరిపినప్పుడు సాగు నీటి పనులకు సంబంధించిన గతంలో పంపిన ప్రతిపాదనలను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు గుర్తు చేశారు. సత్వరమే చేయాల్సిన 39 పనులకు 8.97 కోట్ల నిధుల పరిపాలన అనుమతులు లభించాయి. జలవనరుల శాఖ ద్వారా టెండరు నోటీసు వెంటనే ఇచ్చేలా చూడాలని, 2 నెలల్లోగా పనులు పూర్తయ్యేలా చూడాలని జిల్లా అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో.. కాకినాడ రూరల్, ముమ్మిడివరం, పెద్దా పురం, పిఠాపురం, ప్రత్తిపాడు, రామచంద్రపురం నియోజకవర్గాల్లో గుర్తించిన సాగు నీటి పనులు వెంటనే జరగనున్నాయి. ఏలేరు వరదల్లో నష్టం జరిగిన సాగునీటి పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని జిల్లా అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వచ్చిన ఏలేరు వరదలకు కొన్ని చోట్ల కాలువల గట్లు బలహీనం అయ్యాయి. పూడికతీతలు చేయాల్సి ఉంది. మొత్తం 87 పనులను దీనిలో గుర్తించి, రూ. 5.97 కోట్ల మేర నిధులను కొన్ని జిల్లా కలెక్టర్ నిధుల నుంచి మరికొన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి సర్దుబాటు చేసి వెంటనే పనులకు టెండర్లు పిలవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు.

## మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో... త్యాగాలకు సిద్ధమైన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

జమ్ముకశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవం నేపథ్యంలో కాంగ్రెస్ 105-110 సీట్లలో పోటీకి సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మిత్రపక్షాలైన శివసేన(యూబీటీ), ఎన్‌సీపీ(ఎస్‌పీ), సమాజ్ వాదీ పార్టీతో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నాయి. మిత్రపక్షాలకు సానుకూల సంకేతం పంపేందుకు తమ సీట్లను తగ్గించుకున్నామని వెల్లడించాయి. 2019లో జరిగిన ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం కూటమితో కలిసి కాంగ్రెస్ బరిలోకి దిగింది. అప్పట్లో కాంగ్రెస్ 31 సీట్లలో తమ అభ్యర్థులను పోటీకి దింపింది. అయితే ఇటీవల కాలంలో తమకు 33 సీట్లను ఇవ్వాలని కోరింది. అయితే తాజాగా మనసు మార్చుకుని, 29 సీట్లకే ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.

**ఎక్కువ సీట్లు ఆశిస్తున్న జేఎంఎం**

2019 అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం 43 స్థానాల్లో బరిలోకి దిగగా, తాజాగా మరో రెండు స్థానాలను అదనంగా ఆశిస్తోంది. వాటిని బీజేపీ, ఏజేఎస్‌యూ నుంచి జేఎంఎంలో చేరిన కేదార్ హజ్రా, చందన్ కియారీలకు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. ఆర్జేడీ 2019లో 7 స్థానాల్లో పోటీ చేయగా, తాజా ఎన్నికల్లో 5 సీట్లలో బరిలోకి దిగే అవకాశం ఉంది. అలాగే సీపీఎం(ఎంఎల్) 4 సీట్లు దక్కనున్నాయి.

**సోరేన్‌తో రాహుల్ చర్చలు**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం ఝార్ఖండ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో సీట్ల సర్దుబాటుపై జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ తో చర్చలు జరిపారని తెలుస్తోంది. అలాగే ఆర్ జేడీ నేత తేజస్వీ యాదవ్, సీపీఐ(ఎంఎల్) నేతలు అరూప్ ఛటర్జీ, బబ్లూ మహతోతో పొత్తుపై హేమంత్ సోరెన్ చర్చించినట్లు కాంగ్రెస్ నాయకుడు ఒకరు తెలిపారు.

**'గిరిజనుల మనోభావాలను బీజేపీ దెబ్బతీసింది**

సీట్ల పంపకం జరగకముందే, సంకీర్ణ ప్రభుత్వ విజయాన్ని ఓటర్లకు వివరించేందుకు కూటమి రంగంలోకి దిగిందని ఏఐసీసీ, ఝార్ఖండ్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ చెప్పారు. గత కొన్నాళ్లుగా జేఎంఎం- కాంగ్రెస్ కూటమి పేదలకు అండగా ఉండేందుకు అనేక చర్యలు తీసుకుందని, వాటిని ప్రచారం చేస్తున్నామని తెలిపారు. అధికార కూటమిని అస్థిరపరచడం ద్వారా గిరిజనుల మనోభావాలను దెబ్బ తీసేందుకు బీజేపీ ప్రయత్నించిందని పేర్కొన్నారు.

**ఉద్ధవ్‌తో చర్చలు**

మరోవైపు, మహారాష్ట్రలోనూ మిత్రపక్షాలతో సీట్ల పంపకంపై కాంగ్రెస్ తగ్గినట్లు తెలుస్తోంది. శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రేతో కాంగ్రెస్ నేత, మహారాష్ట్ర ఎన్నికల ఇన్ ఛార్జ్ రమేశ్ చెన్నితాల ముంబయిలో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరిపారు. విదర్భ ప్రాంతంలో కాంగ్రెస్ బలంగా ఉందని, అక్కడ తమకు ఎక్కువ సీట్లను కేటాయించాలని కోరారు. మహారాష్ట్రలో మిత్రపక్షాల మధ్య సీట్ల సర్దుబాటుపై చర్చలు చివరి దశలో ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మరికొద్ది రోజుల్లో కూటమి పార్టీలు పోటీ చేసే స్థానాలను ప్రకటిస్తామని, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడిగా ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లో కాంగ్రెస్ బలంగా ఉంది. ఆ ప్రాంతాల్లో కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలుస్తుందని భావిస్తున్నాం. ఇండియా కూటమి పార్టీలన్నీ మహారాష్ట్రలో బీజేపీని ఓడిస్తాయి' అని కాంగ్రెస్ నేత బీఎమ్ సందీప్ తెలిపారు.

## బోనస్ అని... బోగస్ మాటలు

మొదటి పేజీ తరువాయి...



వాళ్ల పాలనలో ఈ సారి దసరా దసరా లెక్క లేదు, బతుకమ్మ, వినాయక చవితి పండుగలు గతంలో మాదిరిగా జరగ లేదన్నారు. రెండు పంటలకు కాదు మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలని రేవంత్ రెడ్డి గతంలో అన్నాడని, కేసీఆర్ ముష్టి రూ. 10 వేలు ఇస్తున్నాడు. మేము అధికారంలోకి వస్తే రూ. 15 వేలు ఇస్తా అన్నాడన్నారు. కానీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చావు కబురు చల్లగా చెప్పిండని, నాట్లు కాదు కోతలు కూడా అయిపోతున్నాయిరైతు భరోసా ఏదీ అంటే ఈ ఖరీఫ్ సీజన్ కు పైసలు లేవు అన్నాడని కేటీఆర్ మండిపడ్డారు. మేము ఖరీఫ్ రైతు భరోసా ఎగగొడుతున్నామని సిగ్గు లేకుండా చెప్పిండని కేటీఆర్ ధ్వజమెత్తారు. 15 వేలు ఇస్తా అన్న సిపాయి ఇప్పుడు 10 వేలు కూడా వేసే పరిస్థితి లేక తప్పించుకుంటున్నాడని, బీఆర్ఎస్ అంటేనే భారతీయ రైతు సమితి. మేము ఎలాగు రైతుల కోసం పోరాటం చేస్తామన్నారు కేటీఆర్. కానీ రైతు సంఘాలు ఎందుకు మూగబోయాయి. కమ్యూనిస్టులు ఎక్కడ పోయారు. అంతేకాకుండా ఎన్నికలకు ముందు రైతు కూలీలు, కౌలు రైతులకు ఆర్థిక సాయం అన్నాడు. బోనస్ అని బోగస్ మాటలు చెప్పిండు రేవంత్ రెడ్డి. ఇప్పుడు రుణమాఫీ లేదు, బోనస్ లేదు, రైతు భరోసా ఏదీ లేదు. ప్రజలను పట్టించుకోకుండా 25 సార్లు ఢిల్లీకి పోయి 25 పైసలు కూడా తేలేదు. రాష్ట్రం మొత్తాన్ని ఆగం చేస్తున్నాడు. అశోక్ నగర్ లో పిల్లలు ఆందోళన చేస్తున్నది సోషల్ మీడియాలో చూస్తున్నాం. మెయిన్ మీడియాలో చూపిస్తలేరు. ఇదే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి వచ్చి అశోక్ నగర్ లో గతేడాది విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. మరో రెండు నెలలు గడిస్తే ఏడాది అవుతది. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు. పిల్లలకు ఉద్యోగాల సంగతేమో కానీ,రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి మాత్రం ఉద్యోగాలు వచ్చాయి. రిజర్వేషన్ల విషయంలో కూడా వీళ్లు ఇచ్చిన జీవో 29 తో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుంది. ఇప్పుడు పిల్లలను కొడుతున్న పోలీసులు జాగ్రత్తగా ఉండాలె. అందులోంచే మీ బాస్ లు వస్తారన్న విషయం గుర్తు పెట్టుకోవాలి. గతంలో మనం చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి వాళ్లతోనే కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం. ఈ చిట్టి నాయుడు ఎంత చిట్టి నాయుడుకు ఏం తెలియదు. తిట్టుమంటే మాత్రం తిడుతాడు. ఫ్రీ బస్ అన్నాడు. ఆ ఫ్రీ బస్ లలో ఆడోళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చింది. ఒకటి, రెండు కాదు అన్ని అబద్దాల హామీలే. రేవంత్ రెడ్డి 11 నెలల్లో చేసిన ఒక్క మంచి పని అయినా చేసిండా. మంత్రిగా కూడా అనుభవం లేదు కదా ఏం చేస్తావంటే ఏముంది గుంపు మేస్త్రి మాదిరిగా పని చేస్తా అన్నాడు. ఇప్పుడేమో అందరీ ఇళ్లను కూలగొడుతున్నాడు. సోనియాగాంధీని బలిదేవత అన్నాడు. రాహుల్ గాంధీని ముద్దపప్పు అన్నాడు. కాంగ్రెస్ పార్టీ ని ఏ టూ జడ్ కుంభకోణాల పార్టీ అన్నాడు. ఇప్పుడు సోనియా గాంధీ దేవత అంటున్నాడు. మోసం చేస్తానని రేవంత్ రెడ్డి ముందే చెప్పిండు. ఆయనను అనటానికి ఏమీ లేదు. ఓడి పోవటానికి మనం కూడా కొన్ని చిన్న తప్పులు చేశాం. కానీ ఒక్కోసారి ఓటమి కూడా మన మంచికే. దసరా రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మోసపోయామంటూ బాధపడ్డారు. ప్రతి ఒక్కరూ కేసీఆర్ ని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ వస్తే రైతు బంధుకు రాం రాం, దళిత బంధుకు జై భీమ్ అంటారని కేసీఆర్ ముందే చెప్పారు. ఇప్పుడు అలాగే చేస్తున్నారు. వీళ్లు మళ్ల కూడా రైతు భరోసా ఇచ్చుడు అనుమానమే. రైతు బంధును ఎగొట్టే కుట్ర చేస్తున్న లంగలు వీళ్లు. విప్రో సీఈఓ సత్య నాదెళ్ల అని అంటాడు. ఆయన ఏమీ మాట్లాడుతున్నాడో కూడా తెలియటం లేదు. ఏమన్నా అంటే నీ ఇళ్లు కూలగొడుతా అంటాడు. నీకు అంత ఊబలాటం ఉంటే, నా ఇళ్లు చట్టానికి వ్యతిరేకంగా ఉంటే కూలగొట్టాలంటే కూలగొట్టు. నా ఇళ్లు కూలగొడితే నీ కళ్లు చల్ల బడుతాయంటే కూలగొట్టు. కానీ పేదల ఇళ్ల జోలికి వెళ్లకు. మూసీ ప్రక్షాళణ కోసం ఎస్టీపీలు కట్టాం. గోదావరి నీళ్లను అనుసంధానం చేసే పని మేమే చేశాం. ఇంకా ఏం అవసరముందని మూసీకి అన్ని పైసలు ఖర్చు పెట్టటం మీ సోకులు, ఢిల్లీ కి పైసల కోసం మాత్రమే మీరు మూసీ అనే పని పెట్టుకున్నారు. కాలుష్యం లేకుండా గ్రీన్ ఫార్మాసిటి నిర్మించేందుకు కేసీఆర్ కృషి చేశారు. ఎనిమిదేళ్లు కష్టపడి రైతులను ఒప్పించి, మెప్పించి 14 వేల ఎకరాలు సేకరించాం. కోమటి రెడ్డి, కోదండ రెడ్డి, సీతక్క, రేవంత్ రెడ్డి మీ భూములు గుంజుకుంటున్నారంటూ అప్పుడు తప్పుడు ప్రచారం చేశారు. మేము అధికారంలోకి వస్తే మీ భూములు మీకు ఇస్తామంటూ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఫార్మా సిటీ రద్దు చేశామన్నారు. మరి మీ భూమలు మీకు ఇవ్వాలి కదా. చట్టం ప్రకారం ఫార్మాసిటీ కోసం తీసుకున్న భూములను వేరే దానికి వాడటానికి వీలు లేదు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి కోర్టును కూడా తప్పుదోవ పట్టిస్తున్నాడు. ఈ ప్రభుత్వం ఎంత దొంగ ప్రభుత్వమో వాళ్లు కోర్టుకు చెప్పిన మాటలను బట్టి అర్థం చేసుకోవాలె. ఇక్కడ ఫార్మా సిటీ రద్దైందంటారు. కోర్టులో మాత్రం ఫార్మా సిటీ ఉందని అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం నాలుగు ఇంచుల భూమిని కూడా సేకరించలేదు. మరి ఫార్మాసిటీ రద్దు చేస్తే%ఫో %ర్త్ సిటీ ఎలా నిర్మిస్తారు. అన్ని దొంగ మాటలే. నిన్ను వదిలిపెట్టం, అసెంబ్లీలో కోర్టులో, ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తూనే ఉంటాం. ఫార్మాసిటీ విషయంలో హైకోర్టులో న్యాయం దొరకకపోతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్తాం. గల్లీ, గల్లీ తిరిగి రేవంత్ రెడ్డి మోసాలను ప్రజలకు వివరిస్తాం. కట్టేదుంటే దమ్ముంటే ఫార్మా సిటీ కట్టు. లేదంటే వాళ్ల భూమి వాళ్లకు ఇచ్చేయి. కానీ రియల్ ఎస్టేట్ దందా చేస్తా, నా వాళ్లకు భూములు కట్టబెడుతా అంటే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని కేటీఆర్ అన్నారు.



## ఏపీలో దీపావళి నుంచి ఉచిత గ్యాస్

మొదటి పేజీ తరువాయి...

జాగర్లమూడిలో నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నాదెండ్ల మనోహర్ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభ తేదీపైనా క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీల విషయంలో వెనుకడుగు వేయరని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభిస్తామన్న నాదెండ్ల మనోహర్ వచ్చే మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కోటీ 40 లక్షల రేషన్ కార్డుదారులు ఉన్నారన్న నాదెండ్ల మనోహర్.. ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ పథకం అమలు కోసం ఏపీ ప్రభుత్వంపై ఏడాదికి రూ.మూడు వేల కోట్లు భారం పడుతుందని చెప్పారు. మరోవైపు ఏపీ కేబినెట్ అక్టోబర్ 23న భేటీ కానుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన అక్టోబర్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు కేబినెట్ భేటీ జరగనుంది. ఈ భేటీలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుకు ఆమోదం తెలపనున్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుపైనా చర్చించనున్నట్లు సమాచారం. ఏపీలో చెత్త పన్ను రద్దు, వరద ప్రభావిత ప్రాంతాలవాసుల రుణాల రీషెడ్యూల్, పాలకమండళ్ల నియామకంలో చట్ట సవరణ వంటి విషయాలపైనా మంత్రివర్గం చర్చించనున్నట్లు తెలిసింది. మంత్రివర్గ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు పంపాలని ఇప్పటికే సీఎస్ అన్ని శాఖలకు లేఖలు కూడా రాశారు.

## చట్టబద్ధమైన నిర్మాణాలను కూల్చేది లేదు

మొదటి పేజీ తరువాయి...

ఉన్న నిర్మాణాలకు అన్ని అనుమతులు సక్రమంగా ఉంటే కూల్చివేయమని సీఎం చెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంటుందని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.కాగా, హైడ్రా పరిధిని ఇటీవల విస్తరించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి వరకు హైడ్రా పరిధిని విస్తరించారు. ప్రస్తుతం హైడ్రా కూల్చివేతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఓఆర్ఆర్ పరిధిలోని చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల పరిధిని నిర్ధారించిన తర్వాత కూల్చివేతలు చేపట్టనున్నట్లు తెలిసింది. అందుకు మరో మూడు నెలల సమయం పట్టనుండగా అప్పటి వరకు కూల్చివేతలు ఉండవని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నారు. ఇక హైదరాబాద్ నగరంలోని ట్రాఫిక్ కంట్రోల్‌కు హైడ్రాను భాగస్వామ్యం చేయనున్నారు. హైడ్రా సిబ్బందిని వినియోగించుకోనున్నారు. వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి ట్రాఫిక్ కంట్రోల్‌కు వాడుకోనున్నారు.

## నేటి నుండి గ్రూప్-1 పరీక్షలు

మొదటి పేజీ తరువాయి...

మెయిన్స్ పరీక్షలు మళ్ళీ జరుగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 8 , రంగారెడ్డి జిల్లాలో 11 , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 మొత్తం 46 కేంద్రాలలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే టీజీపీఎస్సీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సదుపాయం కూడా ఉంటుందని, అన్ని కేంద్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సుల ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## రిస్క్ తీసుకుంటేనే విజయాలు దాసోహం అవుతాయి

మొదటి పేజీ తరువాయి...

చేయడానికి కూడా సిద్ధంగా ఉండాలన్నారు. అలాంటి వారే గొప్పగా ఎదగగలరని అన్నారు. మంచి నాయకుడిగా ఎదగాలంటే.. ముందుగా ధైర్యం, త్యాగం అనే రెండు విలువల గురించి తెలుసుకోవాలని సూచించారు. ధైర్యంతో పాటు త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉంటే జీవితంలో ఓటమి తెలియకుండా విజయం సాధిస్తారని ఐఎస్‌బీ స్టూడెంట్స్‌కు సూచించారు.

**అదే నిజమైతే నా ఇంటిని నేనే కూల్చివేస్తా పట్నం మహేందర్ రెడ్డి.**

తెలంగాణ రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల జీడీపీ ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే తన నెక్స్ట్ టార్గెట్ అని అన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే హైదరాబాద్‌ను 600 బిలియన్ డాలర్ల నగరంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోని ప్రతి భాగానికి తీసుకెళ్లడానికి నాకు మీ సాయం కావాలని విద్యార్థులను కోరారు. మీరు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఇన్వెస్టర్లు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలతో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం గురించి గొప్పగా మాట్లాడాలన్నారు. భారత్‌లోని ఇతర నగరాలతో హైదరాబాద్ పోటీపడాలని తాను ఏనాడు కోరుకోవటం లేదని చెప్పారు. లండన్, పారిస్, న్యూయార్క్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో హైదరాబాద్ నగరం పోటీపడాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రపంచ పటంలో భారతదేశం, హైదరాబాద్ నగరాన్ని అత్యుత్తమంగా మారాలన్నది చాలా పెద్ద లక్ష్యమన్నారు. అయినా అది అసాధ్యం కాదన్నారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే మంచి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాట్లు వెల్లడించారు. తాను సౌత్





కొరియాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించినట్లు చెప్పిన రేవంత్ అటువంటి సౌకర్యాలు మన స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఉంటాయని అన్నారు. ఐ ఎస్ బి విద్యార్థులుగా మీరు హైదరాబాద్, తెలంగాణతో పాటు న్యూ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్లని చెప్పుకొచ్చారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా జై భీమ్ సేన పోరాటం



**వలిగొండ, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామ జై భీమ్ సేన ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాదులోని డిప్యూటీ డైరెక్టర్ ,షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ అధికారికి వినతి పత్రం అందజేశారు. జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య మాట్లాడుతూ వర్గీకరణ ఉప కులాల వారీగా కాకుండా అన్ని కులాలకు న్యాయంగా పంచాలని అన్నారు. వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధిపై సర్వే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుందర్ రావు, సలహా దారులు వల్లమల్ల స్వామి, ఉపాధ్యక్షులు కట్ట సురేష్, వల్లమల్ల రాజు, జాయింట్ సెక్రెటరీ సంగిశెట్టి రమేష్, ఎర్ర మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మాణంలో నిర్లక్ష్యం



**ఇల్లందు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ ప్రధాన సెంటర్ లలో బస్ స్టాప్ ప్రాంతంలో బస్ షెల్టర్ లు నిర్మించటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇల్లందు కరెంట్ ఆఫీస్ ప్రధాన సెంటర్ నుండి ఖమ్మం కొత్తగూడెం వెళ్లేందుకు ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. బస్సుల కోసం వేచి చూసే సంఖ్య పెరగడంతో బస్సు షెల్టర్ సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్ షెల్టర్ కు ఉపయోగించాల్సిన పరికరాలను పక్కన పడేయడంతో తుప్పు పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రజాధనాన్ని వృధా చేయడంలో అధికారుల నిర్లక్ష్యపు తీరు మారాలంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బస్ షెల్టర్ నిర్మించాలని ప్రయాణికులు కోరారు.

## ఉప్పల్ భగాయత్ లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్




**ఉప్పల్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లోని హెచ్ఎండిఏ లే అవుట్ లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను కార్పొరేటర్ మందుముల రజితా రెడ్డి నిర్వహించారు. లే అవుట్ ఏర్పడినప్పటి నుంచి కాలనీలో పారిశుద్ధ్య పనులను చేయడం లేదని ఇటీవల కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ ఆదివారం భగాయత్ లే అవుట్ లో 100 మంది పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించారు. భగాయత్ లే అవుట్ లో పారిశుద్ధ్య పనులు రోజు జరిగేలా కొత్తగా పారిశుద్ధ్య సిబ్బందిని కూడా నియమించ నున్నట్టుగా ఈ సందర్భంగా రజిత రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు, శానిటేషన్ సూపర్ వైజర్ నర్సింగ్ రావు, రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ సిబంది పాల్గొన్నారు.

## తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కు సన్మానం



**పహాడీషరీఫ్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని చైర్ పర్సన్ హేమలత రాజు గౌడ్ అన్నారు. తుక్కుగూడ పురపాలక సంఘం చైర్ పర్సన్ గా ఇటీవల బరిగల హేమలత గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం రావిర్యాల గ్రామంలోని సర్దార్ పటేల్ యువజన సంఘం సభ్యులు చైర్ పర్సన్ దంపతులు ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా హేమలత గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పర్యటించి సమస్యలను తెలుసుకొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివకుమార్, జైరాజ్, మధుమోహన్, యువజన సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ అధ్యక్షతన 11వ వార్డు పడాలపల్లి గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు, వార్డు ప్రజలు హరీష్ రావును సిద్దిపేటలో కలిశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ బొంది వెంకట్ గౌడ్, బి ఆర్ ఎస్ వార్డు అధ్యక్షులు లంబ రాజుయాదవ్, యూత్ అధ్యక్షులు బొంది రంజిత్ గౌడ్ తదితరులు ఉన్నారు.**

*-తూప్రాన్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):*

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా చిలుకా నగర్

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చిలుకానగర్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీలో ప్రశాంతనగర్ కాలనీలో సుమారు 63 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులను ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,, స్థానిక కార్పొరేటర్ గీతతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశల వారిగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా సివరేజ్ లైన్ పనులను కూడా చేపడతామని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తున్నామని శ్రీనగర్ కాలనీలో ప్రశాంత్ నగర్ కాలనీలో సీవరేజ్ పనులను కూడా వెంటనే చేపట్టి సిసి రోడ్లను పూర్తి చేసుకుంటున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతమైన శ్రీనగర్ కాలనీ ఇంకా కొన్ని సిసి రోడ్లు స్ట్రాం వాటర్ డ్రైన్, సివరేజ్ లైన్లో వేయవలసిన అవసరం ఉన్నదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, చొరవతో చిల్కానగర్ డివిజన్ కు నిధులు ఇస్తున్నందుకు వారికి కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు కొండల్, ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షులు డాక్టర్



విజయ మోహన్, వారి కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, అన్య బాలకృష్ణ, పిట్టల నరేష్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, బింగి శ్రీనివాస్, అల్లిబిల్లి మహేందర్, మహమూద్ చేర్యాల శ్రీనివాస్, మాస శేఖర్, మధుసూదన్ రెడ్డి, జిల్లాల ప్రవీణ్, ఎండీ.షఫీ గౌస్, అనీఫ్, ఆటో శీను, శ్రీనివాస్, సికందర్, బిక్కు, సంతోష్, చందు, మహిళ నాయకురాలు జయమ్మ, రాయలమ్మ, రూప,రమ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో పెట్ అడాప్షన్ డ్రైవ్

**హైదరాబాద్ అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** పెంపుడు జంతువుల సంరక్షణ, పోషకాహారంలో ప్రఖ్యాతి గాంచిన మార్స్ పెట్‌కేర్ ఆధ్వర్యంలో నిరాశ్రయులైన, వదిలివేయబడిన పిల్లులు, కుక్కలను అక్కున చేర్చుకునేలా శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతో దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో దత్తత కార్యక్రమాలను నిర్వహించిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో ప్రముఖ బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ సహాకారంతో పాటు దేశ వ్యాప్తంగా పలు ఎన్‌జీఓల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లతో పెంపుడు జంతువులకు సురక్షితమైన వాతావరణాన్ని, పోషణను అందించడంలో మార్స్ పెట్‌కేర్ తన నిబద్ధతను ప్రతిబింబించిందని అన్నారు. మార్స్ పెట్‌కేర్, బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్త భాగస్వామ్యంతో భారతీయ జాతులపై ప్రత్యేక దృష్టి సారించి, పెంపుడు జంతువుల దత్తతపై అవగాహనను, ప్రోత్సాహానికి నాయకత్వం వహించిందన్నారు. పెంపుడు జంతువులను దత్తత తీసుకోవడం వల్ల కలిగే ఆనందం, సంతృప్తి, అనుబంధం, ఆత్మీయతను విశ్వవ్యాప్తం చేసేలా నిర్వహించిన ఈ పెట్ అడాప్షన్ డ్రైవ్ ప్రస్తుత పండుగల సీజన్‌ను మైమరపించిందని హైదరాబాద్ బ్లూ క్రాస్ చైర్‌పర్సన్ అమల



అక్కినేని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన మార్స్ పెట్‌కేర్, బ్లూ క్రాస్ రెండు దశాబ్దాలుగా సన్నిహిత భాగస్వామ్యంతో విశేష కృషి చేస్తున్నాయన్నారు.

# మధిరలో ఉపాధ్యాయులకు పౌర సన్మానం




**మధిర, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి తెలిపారు. ఆదివారం మండల పరిధి చిలుకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఊట్ల శంకర్రావు,మల్లెల శ్రీనివాస్, ఊట్ల రాధాకృష్ణ, మాచారపు కళావతి, కుర్రపోపు సుజాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల అధ్యక్షతన ఉపాధ్యాయులకు పౌర సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ, గురువు దీవనల వల్లనే ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. దేశానికి మంచి పౌరులను అందించేది కేవలం ఉపాధ్యాయులేనని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య మాట్లాడుతూ చిలుకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలకు అవసరమైన నాలుగు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు రావిరాల లక్ష్మణరావు, మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,రావిరాల సత్యనారాయణ, బండారు మల్లికార్జునరావు,నిడమానూరు వెంకటేశ్వరరావు, జానపాటి పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాత

### అన్నదాతలను ఆదుకోవాలని రైతన్నల విజ్ఞప్తి



**అడ్డగూడూరు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** శనివారం రాత్రి కురిసిన అకాల వర్షంతో అడ్డగూడూరు మండలంలోని పలు గ్రామాల్లో వరి, పత్తి సాగు చేసిన రైతులను తీవ్ర నష్టాలకు గురిచేసింది. వరి పంట దాదాపు మనాయికుంట గ్రామంలో 50 ఎకరాలు పైగా నేల మట్టమయింది గట్టు సింగారం గ్రామంలో దాదాపు 130 ఎకరాలు నష్టం వాటిల్లింది లక్ష్మీదేవి కాలువ 150 ఎకరాల పైగా అలాగే ధర్మారం 50 ఎకరాల పైగా నష్టం వాటిందని అంచనా అంటే దాదాపు 380 ఎకరాలు పంట నష్టం వచ్చింది ఎకరానికి వచ్చేసి ఒక రైతు వరి కి పెట్టే ఖర్చు నుంచి 25 వేల నుంచి 30 వేల వరకు ఖర్చు పెడతారు. అంటే వరి పంట నష్టం లక్షల్లో జరిగింది. అలాగే పత్తి కూడా గాలి బీభత్సంతో మొత్తం నేల రాలిపోయింది. మండలంలో ముందుగా పెట్టిన దొడ్డు వడ్లు కోతకు వచ్చినవి. వాతావరణ మార్పులతో అకాలంగా కురిసిన వర్షాలకు వరి పొలాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి, ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలకు పూర్తిగా నేలకు పరుచుకోవడంతో రైతులు కన్నీరు కారుస్తున్నారు. ఎలాగైనా ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరారు.

# పేద విద్యార్థులకు బిఎల్ఆర్ విద్యా దీవెన

**రామంతాపూర్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలోని పేదింటి విద్యార్థులకు ఆపన్న హస్తాన్ని అందిస్తూ డాక్టర్ కావాలన్న కలలకు ఆర్థిక పరిస్థితులు అడ్డుగా ఉన్న వారిని అందరిని ఆదరిస్తూ వారికి ఐదు సంవత్సరాల ఎంబిబిఎస్ చదువులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఉచితంగా ఫీజులు చెల్లిస్తున్నారు. రామాంతపూర్ డివిజన్ గొఖలే నగర్ కు చెందిన నెల్లి విరోనికా, శ్రీరామ కాలనీకి చెందిన పల్లెపు వైష్ణవి నిరుపేద కుటుంబానికి చెందినవారు వారికి ఆదివారం స్వయంగా ఇంటివద్దకు వెళ్ళి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంబిబిఎస్ సీట్ సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని రామాంతపూర్ డివిజన్లోని ఇంకా చాలామంది విద్యార్థులు బాగా చదివి ర్యాంకులు సాధించాలన్నారు. పేద విద్యార్థులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న,రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు బాబు యాదవ్ పాల్వాయి మధుసూదన్ రెడ్డి, సూరం శంకర్, జహంగీర్, రాయసహాయం



శ్రీనివాస్ రెడ్డి, చాంద్ పాషా, బోసాని పవన్, ప్రశాంత్ గౌడ్ ,శ్రీకాంత్ గౌడ్, రాజు యాదవ్, వెంపటి శ్రీనివాస్, మహేందర్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, మద్దూరి శ్రీనివాస్, లక్ష్మి, విజయలక్ష్మి, చేగురి శ్రీను, అనంద్, టోనీ కాలనీవాసులు బంధువులు పాల్గొన్నారు.

## చుంచు వెంకటయ్యకు నేతల నివాళి



**హన్మకొండ, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** దేవన్నపేట గ్రామానికి చెందిన దళిత బహుజన ఫ్రంట్ డిబీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తండ్రి చుంచు వెంకటయ్య (70)అనారోగ్యంతో మరణించారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం మరణించగా ఆదివారం ఆయన స్వగ్రామమైన దేవన్న పేటలో సామాజిక, ప్రజాసంఘాల నాయకులు, అభిమానుల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. కాగా వెంకటయ్య అంత్యక్రియలకు ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్,సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సిపియం జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి, ప్రముఖ న్యాయవాది బండి మొగిలి, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కుమార్ మాదిగ, పుట్ట రవి మాదిగ,మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రామచందర్ రావు, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, బిజెపి జిల్లా మాదారపు సోమశేఖర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్,డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు సంగీలేందర్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, బిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐతం నగేష్, బీసీ సంఘం అధ్యక్షుడు ధర్మపురి రామారావు, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్, డిబీఎఫ్ నాయకులు బొర్ర సంపూర్ణ, మేకల అనిత,కొమ్ముల కరుణాకర్, మాదాసి శ్రీనివాస్, మాదాసి సుదర్శన్, పోలెపాక మల్లేశం,హాజర్రై నివాళులు అర్పించి చుంచు రాజేందర్ కు సానుభూతిని తెలిపారు.

## బునాది గాని కాలువకు 267 కోట్లు విడుదల




**వలిగొండ, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బునాది కాలువకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం వెనుక సిపిఎం చేసిన దశాబ్దాల పోరాట ఫలితమేనని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు 2006 నుండి కాలువకు సరైనా నిధులు లేక కాలువ పనులు పూర్తి చేయలేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం 267 కోట్ల నిధులు విడుదల చేయడం హర్షనీయం కానీ ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించాలని లేవలింగ్స్ ను సక్రమంగా నిర్వహించాలని పనులల్లో ప్రభుత్వం పర్యవేక్షణ నిరంతరం ఉండాలని చివరి గ్రామాల వరకు నిరందించాలని డిమాండ్ చేసారు.

## గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యునికి సన్మానం



**ముస్తాబాద్, అక్టోబర్ 10 (నిఘా న్యూస్):** గౌడ్స్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ దంపతులను మండల అధ్యక్షుడు కదిరే పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమములో గౌడ్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) జిల్లా కోశాధికారి పదిర బాలాగౌడ్, ఉపాధ్యక్షులు జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, అక్కపల్లి లక్ష్మీపతి గౌడ్, పదిర రాజు గౌడ్, బాధ వేణి అంజయ్య గౌడ్, ఈడుగురాళ్ల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖలలో బదిలీలు ఉండవా..!

### నారా యువశక్తి అధ్యక్షుడు మచ్చా దొరస్వామి నాయుడు



**చంద్రగిరి, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** పాకాల మండల పాకాల ప్రభుత్వ హైస్కూల్ లో విద్యా సంస్థకు సంబంధించిన భవన గదులు పునాది స్థాయిలోనే నిలిచిపోయాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు స్పందించి వీటికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని ఏపీ నారా యువశక్తి అధ్యక్షుడు మచ్చా దొరస్వామి నాయుడు విజ్ఞప్తి చేశారు. పాకాల మండల కేంద్రంలో ఇప్పటివరకు అన్ని ప్రభుత్వ శాఖలలో బదిలీలు జరిగాయి,కానీ విద్యాశాఖలో బదిలీ ఎందుకు జరగలేదని మచ్చా దొరస్వామి నాయుడు జిల్లా విద్యాశాఖ అధికారులని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినా కొన్ని శాఖలలో ఎందుకు పది సంవత్సరాలుగా ఉన్న అధికారులను మార్చడం విషయంలో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి, వివిధ శాఖలలో పాతుకుపోయిన అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని ఇప్పటికైనా స్థానచలనం చేయాలని మచ్చా దొరస్వామి నాయుడు డిమాండ్ చేశారు.

## రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్



వలిగొండ, అక్టోబర్ 20 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలు మేరకు భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై నిరసన చేపట్టారు.

# రైతులను ఆదుకోని ప్రభుత్వం గద్దె దిగాలి

### బిఆర్ఎస్ నాయకులు పెద్ద గొల్ల ఆంజనేయులు

**సంగారెడ్డి, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** అబద్ధాల హామీ లతో గద్దె నేక్కి నిత్యం రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెను కూల్చి వేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు సంగారెడ్డి సదాశివపేట మున్సిపాలిటీలల్లో ఆదివారం పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా వెంటనే అమలు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులతో కలసి బి ఆర్ ఎస్ పార్టి నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం సంగారెడ్డి కొత్త బస్టాండ్ ముందు నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. ఎన్నికల సమయములో అమలు కానీ హామీలు ఇచ్చి గద్దె నెక్కి తరువాత రైతులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. వర్షాకాలం ముగిసినా రైతు



భరోసా రైతులకు అందని ద్రాక్షలా మారిందన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎక్కడ అమలు కలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ మాట చెబుతుంటే మరో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని తెలుపు తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకరికి మాటపై ఒకరికి సఖ్యత లేదన్నారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వెంటనే రైతు భరోసా వేసి ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ ఏం పీ పీ యాదమ్మ కిష్టయ్య మాజీ ఏం పీ టీ సి లు సుధాకర్ సంతోష్ రవి అహ్మద్ మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి రాములు కుమార్. సలావుద్దీన్. అశోక్ పెద్ద గొల్ల శ్రీహరి నవీన్ కుమార్ సంగమేశ్వర.రమేష్ రాజశేఖర్ రెడ్డి సొసైటి వైస్ చైర్మన్ పొందు నాయక్ డైరెక్టర్ విఠల్ రెడ్డి. నాయకులు శివకుమార్ కరుణాకర్ నర్సింలు మహేందర్ రమేష్ నబీ సాబు సురెడ్డి హరిపోద్దిన్ జంగయ్య గౌడ్ మనే య్య.స్వామి నర్సింలు.బాలయ్య మధుకర్ రెడ్డి అక్షయ కుమార్ సర్వేశ్వర సంగన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో టిఆర్ఎస్ నేతల భారీ నిరసన

**తూప్రాన్, అక్టోబర్ 20 నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారి పై గజ్వేల్ బిఆర్ఎస్ నేత వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న తీరును ఎండగడుతూ ర్యాలీని నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్ళి బస్టాండుకు సమీపంలోని రహదారిపై నిరసన తెలిపారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రైతాంగానికి రైతుబంధు, రైతు బీమా, సబ్సిడీ విత్తనాలు ఇవ్వడం జరిగిందని ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోవడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి 6 గ్యారంటీల పేరుతో గెలిచి ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని ఏ ఒక్క పథకాన్ని సంపూర్తిగా అమలు చేయలేక పోయిందని రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని హైడ్రా పేరుతో పేద ప్రజల ఇళ్లను కూల్చుతూ వారి జీవితాలతో ఆటలాడుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే చుక్కలు చూపిస్తారని ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీని దుయ్యబట్టారు.



ఈ నిరసన కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు సతీష్ చారి, మన్నె శ్రీనివాస్, మాజీ సర్పంచులు రాజీరెడ్డి, వెంకటరామిరెడ్డి, లంబ రమేష్, నాయకులు కిష్టారెడ్డి, మల్లారెడ్డి, చంద్రారెడ్డి, ముస్లిం నాయకులు ఎండి బురాన్, వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిపిఐ నాయకురాలు సామ్రాజ్యంకు నివాళి

**బోనకల్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకురాలు, స్వాతంత్ర సమరయోధురాలు మందడపు సామ్రాజ్యం(90) ఇటీవల మృతి చెందారు. ఆమె సంతాప సభ ఆదివారం నిర్వహించారు. ముందుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సూర్యదేవర పామిదత్, పారుపల్లి రాఘవులు,సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ,తూము రోషన్ కుమార్,సిపిఐ నాయకులు కొంగర రామారావు, పారుపల్లి నరసింహారావు, కొంగర కృష్ణయ్య, మాజీ గ్రామ ఉపసర్పంచ్ పారుపల్లి కరుణలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,గ్రామ మాజీ సర్పంచ్ కొంగర అప్పయ్య సహచరులుగా మందడపు పుల్లయ్య, మందడపు సామ్రాజ్యంలు గ్రామ అభివృద్ధిలో ఎనలేని కృషి చేశారన్నారు. గ్రామస్థాయిలో సిపిఐ పార్టీ నిర్మాణం కోసం, పార్టీ కార్యక్రమాల విజయవంతం కోసం కృషి చేశారన్నారు. పేదలు, కష్టజీవులు, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం పోరాడారన్నారు. యువత కమ్యూనిస్టుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను



అధిరోహించాలని కోరారు. నివాళులర్పించిన వారిలో శాఖ కార్యదర్శి గుడిద కృష్ణ, వంగాల నరసింహ, కొంగర కృష్ణయ్య, ఏలూరి రమేష్, చావా గోపాలకృష్ణ, సిపిఎం నాయకులు మందడపు శ్రీనివాసరావు, పారుపల్లి పూర్ణచంద్రరావు, మందడపు రామారావు, కాంగ్రెస్ నాయకులు గంగసాని రాఘవరావు, టిఆర్ఎస్ నాయకులు గాలి కోటయ్య తదితరులున్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి




### ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి అన్నారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యవర్గ సమావేశం ఆదివారం మండల అధ్యక్ష, కార్యదర్శులు భూక్య వినోద్, చింత వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్లు తక్షణమే విడుదల చేయాలని ఫీజు రీయింబర్స్మెంట్ రాక ప్రైవేట్ యజమాన్యాలు విద్యార్థులపై వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని డబ్బులు కట్టలేని విద్యార్థులు చదువు మధ్యలోనే వదిలేసి పనులకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గత 3 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని అన్నారు .రాష్ట్రంలో విద్యారంగానికి సంబంధించి అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేలాగా తగు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, గర్ల్స్ కన్వీనర్ శ్రావణి, మండల నాయకులు సత్యం, రాఘవ, చందు, లలిత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పరిశోధనలతో.. కొత్త శకానికి నాంది పలకాలి

### విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు

**ఘట్ కేసర్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ప్రతి విద్యార్థి ప్రపంచ దేశాలకు దీటుగా వినూత్న పరిశోధనలు జరిపి నూతన వరవడికి నాంది పలకాలని విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు నాయుడు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లోని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కైరోస్ 2కె24 టెక్నికల్ ఫెస్ట్ శనివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభ పాటలను వెలికి తీసి వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేసేందుకు కైరోస్ 2కె24 టెక్నికల్ ఫేస్ట్ ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. విద్యార్థుల శాస్త్ర, సాంకేతిక పరిశోధనలు, ఆలోచనల నివృత్తికై సహచరులు, నిపుణులతో పంచుకునేందుకు ఈ వేదిక ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినూత్న భావనలను విజువలైజ్ చేసేందుకు గాను అత్యాధునిక ప్రాజెక్టులు, ఫోటో లైట్లను ప్రదర్శించారు. విద్యార్థుల తమ పరిజ్ఞానాన్ని థ్రిల్లింగ్ టెక్నికల్ క్విజ్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను సవాల్ చేసే కోడింగ్ పోటీలు, ఉత్తేజకరమైన, సాహసోపేతమైన ట్రెజర్ హంట్, ఈ



టెక్నికల్ ఈవెంట్, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్ ఫో, బకర్స్, ఇ గేమ్, క్లూ మైనింగ్ పోటీలలో పాల్గొని బహుమతులను గెలుచుకున్నారు. విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అప్పారావు నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఓ.డీ శాంతి అధ్యాపకులు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ఉప్పల్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం డా. జ్యోతి శేఖర్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ నాట్య గురువు నిర్మల ప్రభాకర్ పద్మ కల్యాణ్, భారతీయ విద్యా భవన్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కిరణ్, వైస్సార్ చారిటబుల్ ట్రస్టీ వైస్సార్ మూర్తి కళాకారులను అభినందించారు. ప్రణమామ్యహం, శ్రీ సరస్వతి, హనుమ చాలీసా, తఃకుబీవేమి మనకు, అంతయు నీవే, గంధము పూయరుగా, ప్రహ్లాద పట్టాభిషేక శబ్దం, శ్రీ రఘుకుల, అహల్య శబ్దం శ్రీమన్నారాయణ రాజగోపాలం కృష్ణాష్టకం నారాయణీయం, జయ జయ దుర్గే, ధనశ్రీ తిల్లాన.. మొదలైన అంశాలను గాయత్రీ శేఖర్, సాగరిక, వైష్ణవి, లాస్య,నాగమణి, మీనాక్షి, సంధ్యారాణి, హవిషా, నోషిత, అక్షర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ





**ఖమ్మం, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మీల కుమారుడు భార్గవ్ పెళ్లి చిద్విత సాయితో ఇటీవల జరిగింది. ఆదివారం సండ్ర ఖమ్మంలో శ్రీ లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కు మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు హాజరై నూతన దంపతులకు పూల బోకే ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షులు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరానికి చెందిన చీకటి వెంకట అప్పారావు గిరిజ దంపతుల కుమార్తె దీక్షిత,కాకర్ల సాయి యశ్వంత్ ల వివాహం ఇటీవల జరుగగా ఆదివారం ఖమ్మంలో వారి నివాసానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాతా మధుసూదన్,మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వర రావు,తాటి వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ,దిశ కమిటీ మాజీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ,వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఐద్వా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

### జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల వినోద



**ఉప్పల్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభలు అక్టోబర్ 21 22 23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెంలో జరుగుతున్నాయి. ఆదివారం ఉప్పల్ సర్కిల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల వినోద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి 25 మంది సభ్యులు వెళ్లడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ఉప్పల్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి ఎన్ పద్మ, ఉధ్యక్షురాలు జై లలిత, కె.ఊర్మిళ, నాయకులు జి.పరిపూర్ణ, కే.రాజేశ్వరి, ఎం.అంజమ్మ, జె.సుగుణమ్మ, బి.లక్ష్మి, డి.గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో అంబర్ పేట ఫ్లైఓవర్ పూర్తి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**అంబర్ పేట, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులను మరో రెండు నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకునివస్తామని కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన అంబర్ పేటలో మీడియాతో మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం స్థల సేకరణ విషయంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. స్థల సేకరణ విషయంలో ప్రభుత్వం, అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే జాప్యం జరుగుతుందన్నారు. దీనిపై ఇప్పటికే అనేకమార్లు సమీక్షించడం జరిగిందన్నారు. రెండు స్థలాలకు సంబంధించిన స్థల సేకరణ పూర్తయితే ఇరువైపులా సర్వీస్ రోడ్డును పునరుద్ధరి స్తామన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి అన్ని పనులు పూర్తయ్యాయని, ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే వాహన దారులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.



అంబర్ పేట కురుమ బస్తీ గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అలై బలై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ పాఠశాల వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బస్తికి చెందిన పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు, మహిళలకు సాంస్కృతిక పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అలై బలై కార్యక్రమంలో బస్తీ వాసులకు భోజనాలను ఏర్పాటు చేశారు.

*-అంబర్ పేట్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):*

## చట్టాలున్నా మహిళలపై ఆగని హత్యాచారాలు

### ఐద్వా మహాసభల వాల్ పోస్టర్లను అతికిస్తున్న మహిళా నేతలు



**కారేపల్లి, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** కారేపల్లి మహిళలను రక్షణకుచట్టాలుచేస్తున్న పాలకులు వాటిని అమలులో అలసత్వం తోనే దాడులు ఆగటం లేదని ఐద్వా కారేపల్లి మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి అన్నారు. ఈనెల 21,22,23 తేదిలలో కొత్తగూడెం జరుగు ఐద్వా 4వ రాష్ట్ర మహాసభల ప్రచారంలో భాగం కారేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వాల్ పోస్టర్లు అంటిస్తూ, కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళ్తున్నా పని ప్రదేశాలలో ల్కెంగిక వేధింపులుకు ఆగటం లేదన్నారు. ఐద్వా రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 21న జరుగు బహిరంగ సభకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు మేకల స్వరూప, పోతర్ల సునిత, అసూరి సరస్వతి, గడ్డబోయిన సుభద్ర, రేపాకుల సుగుణమ్మ, కరపటి సీతమ్మ, పాయం వరలక్ష్మి, చల్లా మల్లమ్మ, కేసగాని నీలిమ, సక్కుబాయి, పుల్లమ్మ, సామయ్య, రమ్య తదితురులు పాల్గొన్నారు.

## హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

### మేడ్చల్ లో బిఆర్ఎస్ మహా ధర్నా



**మేడ్చల్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** రైతు భరోసా ఎగవేతపై మేడ్చల్ మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం దగ్గర బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ అధ్యర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు 15 వేల రూపాయల రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. హైడ్రాను తీసుకొచ్చి పేద ప్రజలను రోడ్డు మీదకు తీసుకువచ్చి వారికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పనులను గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, సీనియర్ నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రాజ మల్లారెడ్డి, విష్ణు చారి, సందీప్ గౌడ్, యూనిస్ పాషా,సద్ది సురేష్ రెడ్డి, జీవన్, నాగరాజు, తుడుం గణేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టెన్నిస్ విజేతగా వేములవాడ11 జట్టు



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మన వేములవాడకు చెందిన క్రీడాకారులు విజేతగా నిలిచారు. 12 జట్లు పోటీలో ఉండగా మొదటి స్థానంలో వేములవాడ 11 జట్టు ఆదివారం జరిగిన ఫైనల్ లో నెంబర్ వన్ విజేతగా నిలిచారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ 11జట్టు కెప్టెన్ కోళ్ల మారుతిని అభినందించి ట్రోఫిని అందజేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యేల్లే లక్ష్మీనారాయణ పలువురు నాయకులు అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు.. ఓటరుగా నమోదు చేసుకోవాలి



**వలిగొండ, అక్టోబర్ 20(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రం మార్చి లో జరిగే "వరంగల్, ఖమ్మం, నల్లగొండ" నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత గల ఉపాధ్యాయులు తమ ఓటును వెంటనే నమోదు చేసుకోవాలసిందిగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా నాయకులు మస్కు నర్సింహా ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు ఆన్ లైన్లో/ఆఫ్ లైన్ల దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## కాలనీల సమస్యలకు త్వరలో పరిష్కారం

### బడంగ్ పేట్ మున్సిపల్ మేయర్ పారిజాత



**బాలాపూర్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 19వ డివిజన్ మల్లిఖార్జున నగర్ కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే రోడ్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామోజీ శ్రీశైలం చారి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతి మోడీతోనే సాధ్యం: కోలన్ శంకర్ రెడ్డి



**బాలాపూర్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** దేశ ప్రగతి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమని బీజి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలాపూర్ మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాపూర్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పేదల సంక్షేమానికి ప్రధానమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ పార్టీ సభ్యత్వం నమోదు చేయించారు. కార్యకర్తలే ఊపిరిగా, ప్రజలే దేవుళ్ళుగా కొలిచే పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా విజయం బీజేపీదే అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి స్థానిక నాయకులు పెద్దింటి సుధాకర్, ఎం ప్రభాకర్ రెడ్డి, నరేష్, రవి కుమార్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఘట్ కేసర్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ఘట్ కేసర్ పట్టణం లోని ఉన్నత పాఠశాలలో 1990-91లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ లోని తులిప్స్ గ్రాండ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని వారి జీవన స్థితిగతులను పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం అనాటి ఉపాధ్యాయులను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారయ్య, పోచిరెడ్డి, భద్రారెడ్డి, రమేష్, కృపానందం, లక్ష్మీనరసమ్మ, పూర్వవిద్యార్థులు పి.చంద్రశేఖర్, లంబ శ్రీనివాస్ యాదవ్, ఇంతియాజ్ అహ్మద్, వై.భాష, ఎన్.బాలరాజ్, ఎల్.చంద్రశేఖర్, బి. బాలరాజు, బి.మల్లేష్, జి.ప్రవీణ్ కుమార్, వై.రమేష్, డి.రవి, ఎస్.బుచ్చిరెడ్డి, బి. కృష్ణకుమార్, పి.సురేష్ కుమార్, పి.చంద్రశేఖర్ ఉన్నారు.

## 2.5 లక్షల ఎల్ఓసిని అందజేసిన రాజిరెడ్డి



**శివంపేట్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** శివ్వంపేట మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన మంగల్ బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఎల్ఓసిని అందజేసిన కాంగ్రెస్ నేతలు. పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, శివంపేట్ మండల్ ప్యాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసీ ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, శివంపేట్ మండల నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిలువునా ముంచిన కాంగ్రెస్

### అడ్డగూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ ధర్నా



**అడ్డగూడూరు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** రైతు రుణమాఫీ కోసం ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలిచేందుకు కార్యాచరణ ప్రకటించింది. ఈ మేరకు అడ్డగూడూరు మండల పార్టీ శ్రేణులను మాజీ తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ కేడర్‌ను సమాయత్తపరిచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రూ.2 లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని చెబుతున్నరని అన్నారు. ఎన్నికలు కాగానే రుణమాఫీకి రూ.40 వేల కోట్ల అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొని, మంత్రివర్గ సమావేశం రూ.31 వేల కోట్లకే అనుమతిచ్చారు. రుణమాఫీకి బడ్జెట్లో రూ.26 వేల కోట్లకు ఆమోదం తెలిపి, కేవలం రూ.18 వేల కోట్లు ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచారని ప్రతీ రైతుకు తెలిసేలా కార్యకర్తలు చేయాలని ధర్నాలో దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో కనీసం 40శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ధిచేకూరలేదని అడ్డగోలు ఆంక్షలతో రైతులకు టోపీ పెట్టిన ప్రభుత్వ వైఖరిపై రైతులోకం ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్నారు. రానున్న ఎన్నికలలో అబద్దాల కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, మాజీ ఎంపీటీసీ జనార్దన్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు జక్కుల యాదగిరి, కన్నె బోయిన యలేందర్, అశోక్ గౌడ్ ,రణధీర్ రెడ్డి, మాదాను అంతోని, కడారి సైదులు, వెంకట్ రెడ్డి నర్సిరెడ్డి, రమేష్, అరవింద్,పరమేష్,కిరణ్,దావీదు, నవీన్, మచ్చగిరి, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యానికి కారణమౌతున్న చెట్లను తొలగించాలి

### వేములవాడ సిపిఐ ఇన్చార్జ్ కడారి రాములు



**వేములవాడ, అక్టోబరు 20 (నిఘా న్యూస్):** వేములవాడ మొదటి బైపాస్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు మాట్లాడుతూ వేములవాడ, సిరిసిల్లలో జిల్లా వ్యాప్తంగా కోనోకార్పస్ చెట్లను పూర్తి స్థాయిలో తొలగించాలని డిమాండ్ చేశారు. కోనోకార్పస్ వల్ల ప్రజాలకు శ్వాసకోస సంబంధ వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాలు నిషేధించినప్పటికి గత ప్రభుత్వంలో హానికరమైన చెట్లను హరితహారం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నాటారని,బడా కార్పొరేట్ హాస్పిటళ్లు వారి బందువులై అయి చెట్ల వలన ప్రజలు అనారోగ్యం పాలైతే వారినుండి డబ్బులు దండు కోవడానికా అని అన్నారు. భూమి సారాన్ని భూమి లోపల కేబుల్ వ్యవస్థలను నీటి ఊటలను ధ్వంసం చేసే కోనోకార్పస్ చెట్లను వేములవాడ నియోజకవర్గ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా వ్యాప్తంగా కోనో కార్పస్ చెట్లను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇక నైనా అధికారులు ప్రభుత్వ పెద్దలు కోనోకార్పస్ చెట్ల తొలగింపు విషయమై ప్రత్యేక చొరవ తీసుకొని పోర్తిగా తొలగించి ప్రజల ప్రాణాలను, వాతావరణం విషతుల్యం కాకుండా చూడాలని కడారి రాములు డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమామాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరేపు క్రాంతి, గాజుల పోశెట్టి, డప్పు. శ్రీను, కోరేపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి

### స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య




**ఖమ్మం, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పింఛన్దారుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్ పిఏటి) ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు. పెన్షనర్ల సంఘం సమావేశం ఆదివారం స్థానిక రోటరీ నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.సమావేశంలో పరిశ పుల్లయ్య మాట్లాడుతూ, పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి సానుకూల ధృక్పథంతో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం నగదు రూపంలో చెల్లించాలని, పిఆర్సిని సత్వరం విడుదల చేయాలని పుల్లయ్య కోరారు. పెన్షనర్లు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య సాయం పొందెందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి,ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు శరత్ బాబు కృష్ణకుమారి, సత్యం, అబ్దుల్ జబ్బార్ గుబ్బల వెంకటేశ్వర్లు గుర్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జైస్వాల్ గార్డెన్ కాలనీ ముఖ ద్వారం ప్రారంభం



### హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**అంబర్ పేట, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ జైస్వాల్ కాలనీలో కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ముఖ ద్వారాన్ని డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ తో కలిసి కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీముఖద్వారం చిరునామాకు సంకేతంగా ఉంటుందన్నారు. కాలనీ ముఖద్వారం ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఆర్చి నిర్మాణ దాతలు కాలనీ వెల్ఫేర్ చైర్మన్ ఎ.రామాగౌడ్, శ్రీ మైసమ్మ ఆలయ కమిటి చైర్మన్ ప్రసన్నాంజనేయులు సహకారంతో ఈ ముఖద్వారం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతం రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరిశ్రీనివాస్‌గౌడ్,ఎన్.రమేష్‌గౌడ్,కాలనీప్రతినిధులు బి.మధుసూధనచారి, ఎన్.స్వామిగౌడ్, బి.వినోద్ కుమార్, పి.శ్రీహరిచారి, వై.కార్తిక్, కుందెన సత్యనారాయణ, కడారి గోపాల్, జైన్ శ్రీనివాస్ గుప్తా, కె.దిలీప్ గౌడ్, జి.రాములు యాదవ్, ఆర్.లక్ష్మన్, ఎం.ప్రవీన్, కె.అశోక్ కుమార్, కె.శ్రీనివాస్ గౌడ్, పి.వెంకటరమణ, జి.విజయబాబు ముదిరాజ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉంటే.. ఏ క్షణంలోనైనా పొంగులేటి తలుపు తట్టండి

- పాలేరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పొంగులేటి బాధ్యత
- కేబీఆర్ నగర్ పర్యటనలో దయాకర్ రెడ్డి



**ఖమ్మం, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24 గంటలూ తాము అందుబాటులోనే ఉంటామని ఏ క్షణం వారు పిలిచినా పలుకుతామని ఖమ్మం, పాలేరులోని రెండు క్యాంపు కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని బాధితులు ఏ క్షణమైనా తలుపుతట్టొచ్చని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమంది బాధితులు పొంగులేటి కార్యాలయ తలుపు తడుతున్నారని వెంటనే న్యాయపరమైన సమస్యలన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురైన ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేబీఆర్ నగర్ రెండు, మూడు కాలనీల్లో దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ప్రస్తుతం వారి స్థితిగతులను పరిశీలించారు.కాలనీలో వేయాల్సిన రోడ్లు,డ్రైనేజీ తదితర వివరాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని మంత్రి పొంగులేటి చొరవతో నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు మంత్రి పొంగులేటి సొంతిల్లని కంటికి రెప్పలా కాపాడుకుంటారని హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో కొత్త పుంతలు తొక్కించాలనే ధ్యేయంతో మంత్రి పొంగులేటి ముందుకు సాగుతున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతీ కాలనీకి రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తారని తెలిపారు. ఇక్కడి ప్రజల సంక్షేమ బాధ్యత ఆయనదేనని ఎవరూ కూడా అధైర్యపడ్డాన అవసరం లేదని పేర్కొన్నారు. అనంతరం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఓ ఉపాధ్యాయురాని సన్మానించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు, ఇతర శుభకార్యాక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, అజ్మీరా అశోక్ నాయక్, బాణోతు కిషోర్ నాయక్, బాణోతు దివ్య, బాణోతు హరి, ధరావత్ నారాయణ, బాణోతు సాయి, గుగులోత్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

## జ్యువలరీ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**అడ్డగూడూరు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో నకిరేకల్ మండలం ఓగోడు గ్రామానికి చెందిన మాద నవీన్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మంజునాథ జ్యువలరీ షాపును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల అభివృద్ధికి షాపుల వారు కృషి చేయాలని నాణ్యమైన వస్తువులు అందించి మండల ప్రజలకు మంచి సౌకర్యాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి, జోజి,పాశం సత్యనారాయణ, గూడెపు పాండు, బాలెంల విద్యాసాగర్, బాలెంల సైదులు, బొమ్మగాని లక్ష్మయ్య, పాక సింహాద్రి, చిత్తలూరు సోమన్న, సందీప్ రెడ్డి, పవన్,శ్రీశైలం, నాగరాజు, గంగయ్య,జహంగీర్, శ్రీను, నరేష్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా గాంధీపురం రైల్వే స్టేషన్ కొనసాగింపు




**కారేపల్లి, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** సింగరేణి మండల పరిధిలోనే గాంధీపురం రైల్వే స్టేషన్ తరలింపు తాత్కాలికంగా వాయిదా వేస్తున్న సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. చర్లపల్లి వద్ద నూతనంగా నిర్మించిన స్టేషన్ కి తరలించడం వలన ప్రయాణికులకు సౌకర్యంగా ఉండదని నూతన రైల్వే స్టేషన్ కు ప్రయాణికులకు రహదారి లేకపోవడం చర్లపల్లి నుంచి వస్తున్న ప్రయాణికులకు స్టేషన్ కు వెళ్లాలంటే ఇబ్బందులు ఉంటాయని ఇటు గాంధీనగర్ నుండి నూతన రైల్వే స్టేషన్ వరకు చెరువులో రహదారి సౌకర్యం కూడా లేదని రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన రైల్వే అధికారులు రెండు సంవత్సరాలు పాటు తాత్కాలికంగా గాంధీ పురం రైల్వే స్టేషన్ తరలింపును వాయిదా వేస్తున్నట్టు రైల్వే సీనియర్ డిసిఎం అధికారులు తెలిపారని సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి మీడియాతో అన్నారు. దీంతో ఆ ప్రాంత వాసులు వేముల రామ్మూర్తిని అభినందించారు.

## యధావిధిగా గాంధీపురం రైల్వే స్టేషన్ కొనసాగింపు



**కారేపల్లి, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** సింగరేణి మండల పరిధిలోనే గాంధీపురం రైల్వే స్టేషన్ తరలింపు తాత్కాలికంగా వాయిదా వేస్తున్న సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. చర్లపల్లి వద్ద నూతనంగా నిర్మించిన స్టేషన్ కి తరలించడం వలన ప్రయాణికులకు సౌకర్యంగా ఉండదని నూతన రైల్వే స్టేషన్ కు ప్రయాణికులకు రహదారి లేకపోవడం చర్లపల్లి నుంచి వస్తున్న ప్రయాణికులకు స్టేషన్ కు వెళ్లాలంటే ఇబ్బందులు ఉంటాయని ఇటు గాంధీనగర్ నుండి నూతన రైల్వే స్టేషన్ వరకు చెరువులో రహదారి సౌకర్యం కూడా లేదని రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన రైల్వే అధికారులు రెండు సంవత్సరాలు పాటు తాత్కాలికంగా గాంధీ పురం రైల్వే స్టేషన్ తరలింపును వాయిదా వేస్తున్నట్టు రైల్వే సీనియర్ డిసిఎం అధికారులు తెలిపారని సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి మీడియాతో అన్నారు. దీంతో ఆ ప్రాంత వాసులు వేముల రామ్మూర్తిని అభినందించారు.

## వలిగొండలో నేడు ఎమ్మెల్యే పర్యటన



**వలిగొండ, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు. పైల్వాన్ పురం మధ్యాహ్నం 2 గంటలకు. రెడ్లరేపాక 2.30 నిమిషాలకు సుంకిశాల.3 గంటలకు పులిగిల్ల 3 గంటల 30 నిమిషాలకు కీర్చుపల్లి నాలుగు గంటలకు మొగిలి పాక 4 గంటల 30 నిమిషాలకు వెలువర్తి ఐదు గంటలకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# పెబ్బేరు గౌడ సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్

- పెబ్బేరు ఉమ్మడి మండల గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక
- రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు ఎస్.రామన్ గౌడ్



**పెబ్బేరు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి ఆర్థికంగా, విద్యా, సామాజిక,వ్యాపార రంగాలలో ఎదగాలని గౌడ కులస్తులు అన్నిరంగాల్లో ముందుకు సాగాలని, గౌడ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు ఎస్.రామన్ గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు పలుస శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆదివారం పెబ్బేరులోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి పెబ్బేరు మండల గౌడ కులస్తుల సంఘం ఎన్నికలు జరిగాయి. పెబ్బేరు ఉమ్మడి మండల గౌడ సంఘం అధ్యక్షులుగా ఎం శ్రీనివాస్ గౌడ్, కార్యనిర్వహణ అధ్యక్షులుగా జి.నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జి.రాఘవేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా రమేష్ గౌడ్, ఉమేష్ గౌడ్బీ కార్యనిర్వహణ కార్యదర్శులుగా ప్రభాకర్ గౌడ్, పి.రాజు గౌడ్, కార్యదర్శిగా బలరాం గౌడ్, కోశాధికారిగా ఎస్.రంగస్వామి గౌడ్ ఎంపికయ్యారు. అదేవిధంగా గౌడ సంఘ యువజన ఉమ్మడి మండల అధ్యక్షులుగా అల్వాల సాయి తేజ గౌడ్, ఉపాధ్యక్షులుగా భరత్ గౌడ్, రాకేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా ఎం.నవీన్ గౌడ్,కార్యనిర్వహణ అధ్యక్షుడిగా నెల్లికొండ మోహన్ గౌడ్, కార్యదర్శిగా శివకుమార్ గౌడ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సర్వాయి సర్దార్ పాపన్న ఆశయాలు నెరవేర్చాలని ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వనపర్తి జిల్లా కేంద్రంలో సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహాన్ని త్వరలో విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు కె రాజశేఖర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం సలహాదారుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పి.రవీందర్ గౌడ్, పబ్బశేఖర్ గౌడ్, నరసింహ గౌడ్,వెంకటేష్ గౌడ్, ఎన్.రాములు గౌడ్, బాలరాజు గౌడ్, పులేందర్ గౌడ్,మహాదేవ్ గౌడ్,అశోక్ గౌడ్, పార్థసారథి గౌడు, వినోద్ గౌడ్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్ గౌడు, తెలంగాణ ఉద్యమ కారుడు వెంకటన్న గౌడ్,శ్రీనివాస్ గౌడ్,వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో.. భౌతిక, రసాయన జీవ శాస్త్ర సదస్సు




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** సర్ సి.వి.రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కాలేజీలో నిర్వహించిన భౌతిక, రసాయన శాస్త్ర, జీవ శాస్త్ర వర్క్ షాప్ నిర్వహించారు. ఫిజిక్స్ లో కాంతి పరావర్తనం, వక్రీభవనంకు సంభందించిన ప్రయోగాలను చేసి చూపించారు. బయాలజీకి సంభందించి ఏకదల బీజ, ద్విదల బీజ, కాండం వేరు, ఆకు అడ్డుకోతలు,కోడి ద్వారా టెండాన్, లిగమెంట్ మెదడు జీర్ణవ్యవస్థను గురించి వివరించారు. ఫిజిక్స్, బయాలజీ కి సంభందించి 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రిసోర్స్ పర్సన్లు గోపీనాథ్ రెడ్డి, నరసింహులు, తిరుమల కొండు, సుబ్బనాయుడు, విజయమోహన రెడ్డి, క్లబ్ కార్యదర్శి అల్లా భకష్ పాల్గొనారు.

## బట్రాజు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** స్థానిక వైఎంఆర్ కాలనీలోని సరస్వతి విద్యా మందిర్ నందు ప్రొద్దుటూరు డివిజన్ బట్రాజు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడుగా పాలగిరి రమేష్ రాజు (డాక్టర్ హెూమియో), ఉపాధ్యక్షుడుగా ముంగర రామచంద్ర రాజు, సెక్రటరీగా అబ్బరాజు శంకర్రాజు ట్రెజరర్గా బడబాగ్ని రమేష్ రాజు, గౌరవ అధ్యక్షులుగా బడబాగ్ని రమణ రాజు, చక్రవరం శంకర్రాజు, ఉపాధ్యక్షులుగా పాలగిరి సుధాకర్ రాజు, కప్ప వెంకటేశ్వరరాజు, సలహాదారులుగా కోలాహలం శివప్రసాద్ రాజు, బాలమునిరాజు కార్యవర్గ సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకున్నారు.

## పిడుగు పడి 15 పొట్టేండ్లు మృతి



**రాయచోటి, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, తూముకుంట పంచాయతీ, నాయనివారిపల్లెకి సమబంధించిన కోర్రు రామప్పనాయుడు, అనే గొర్ల కాపరికి సంబంధించిన 15 పొట్టేండ్లు ఆదివారం సాయంత్రం పిడుగుపడి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. దీంతో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు గొర్ల యజమాని రామప్పనాయుడుని పరామర్శించి మృతి చెందిన గొర్లకు సంబంధించి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందజేస్తా మన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారులతో మంత్రివర్యులు మాట్లాడి ప్రభుత్వం తరఫున పొట్టేళ్లకు అందాల్సిన ఆర్థిక సహాయం ఏమైన ఉంటే వెంటనే మంజూరు చేయించాలని ఆదేశించారు.

## పెట్రోల్ దాడిలో విద్యార్థిని మృతి

**నిందితుడిని కఠినంగా శిక్షించాలి: సురేంద్రారెడ్డి**



**రాయచోటి, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** కడప జిల్లా బద్వేల్ ఘటనలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని దస్తగిరిమ్మ పెట్రోల్ దాడిలో మృతి చెందడం చాలా బాధాకరమని విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు.దాడికి కారణమైన విగ్నేష్ ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని తెలిపారు. మహిళలపై దాడులు అరికట్టేందుకు ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన దాడులు మాత్రం ఆగలేదన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ఉండాలంటే ముద్దాయిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకుడు వండాడి అలి కుమార్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**భీమిలి, అక్టోబర్ 19 (నిఘా న్యూస్):** భీమిలి నియోజకవర్గం సంగివలసలో శనివారం లక్ష్మీ విజయ మెడికేర్ హాస్పిటల్ వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ విశాఖపట్నం వారి సహకారంతో గంటా శారదమ్మ హెల్పింగ్ వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కంటి శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో 105 మంది కంటి రోగులను పరీక్షించారు. అందులో 39 మంది కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి పంపించారు.

## నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిపై దుండగుల దాడి

**అంబర్ పేట పోలీసులకు బాధితుడి ఫిర్యాదు**



**అంబర్ పేట, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** కాచిగూడ కబేలాలో కాచిగూడ కబేలాలో పనిచేయడానికి నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిపై ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన కాచిగూడ కబేలాలోఅంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుడి కథను ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గోల్నాక ప్రాంతానికి చెందిన హిరేకార్ గణేష్ (35) కాచిగూడ కబేలాలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో గణేష్ నడుచుకుంటూ పనికి వెళ్తుండగా మార్గమధ్యలో పెరల్ గార్డెన్ ముందు అడ్డుకున్న ముగ్గురు గుర్తుతెలియని దుండగులు ఆయనపై దాడి చేశారు. ఈ దాడిలో గణేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయన వెంటనే అంబర్ పేట పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయనను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అర్ధరాత్రి వేళల్లో గోల్నాక ప్రాంతంలో మద్యం మత్తులో తిరుగుతున్న కొంతమంది గుర్తు తెలియని దుండగులు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వారికి దాడులు చేస్తూ కొడుతున్నారని స్థానికులు తెలిపారు. వారి జేబులో ఉన్న నగదును లాక్కొని పారిపోతున్నారని వారు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు.

# ఘనంగా గురు మండల స్త్రీల ర్యాలీ






**కోరుకొండ, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** ఈస్ట్ గోదావరి సినడ్ బిషప్ తండ్రి రైట్ రెవ. ఏ శామ్యూల్ రాజ్, సినాడికల్ ప్రెసిడెంట్ ఏ.లావణ్య శామ్యూల్ రాజ్ పిలుపు మేరకు గురుమండల స్థాయి స్త్రీల ర్యాలీ ని జిల్లాలో మొట్ట మొదటిగా కోరుకొండ ఫీల్డ్ సెంటినరీ సెయింట్ పాల్స్ చర్చ్ పశ్చిమ గానుగుడెం పారిష్ సభ్యులు ఘనంగా జరిగించారు. స్థానిక పాస్టరమ్మ నిస్సి నిహారిక విల్సన్ అధ్యక్షత వహించి సెయింట్ పాల్స్ చర్చ్ నుండి ర్యాలీని ప్రారంభించి జంబుపట్నం మీదగా కోరుకొండ బస్టాండ్ సెంటర్ వరకు సువార్త గీతాలను ఆలపిస్తూ దేవుని వాక్యం ప్రకటిస్తూ ఈ ర్యాలీ జరిగించి తిరిగి ఆలయానికి చేరుకోవడం జరిగింది. ఈ ర్యాలీ కి ప్రత్యేక సందేశం అందించడానికి మేరీ సుజాత వచ్చి స్త్రీలు సంఘంలో సమాజంలో ఎలా ఉండాలి అని దేవుని మదసంను పోల్చి వాఖ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది స్త్రిలు పాల్గొన్నారు. వచ్చిన వారు అందరికి అల్పహారం ఏర్పాటు చేశారు. స్థానిక పాస్టర్ సినడు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్ రెవ. కృపా విల్సన్, డెలిగేట్ జి ప్రవీణ్ ట్రజరర్ ఈ ఎజ్రా స్త్రిలకు శుబాకాంక్షలను అందించి జిల్లాలో మొట్ట మొదటిగా మన సంఘ స్త్రిల ర్యాలీ జరిగించడం సంఘానికి ఘనత అని అందుకు సహకరించిన స్థానిక స్త్రిల ఛైర్పర్సన్ ను స్త్రిల కమిటీని అభినందించారు.

# ఘనంగా అంబేద్కర్ అధ్యయన తరగతులు



**పాకాల, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** పాకాల గ్రంథాలయంలో భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన తరగతులు భాగంగా ఆదివారం రామయ్య ప్రసంగిస్తూ భారత రాజ్యాంగం అన్ని దేశాలకు కూడా ఆదర్శం అయిందని తెలియజేశారు. రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి గ్రామీణ పేద ప్రజల సమస్యలను గుర్తించి వాటి సమస్యలు సాధన కోసం కృషి చేయాలని తెలియజేశారు. 36వ ఆర్టికల్ నుంచి 51 ఆర్టికల్ వరకు రాజ్యాంగ చట్టాలను విశదీకరించి తెలియజేశారు. భారత రాజ్యాంగంలోని ప్రవేశ పెట్టిన అంశాలను ప్రతి ఒక్కరికి ఆ ప్రతిఫలాలు అందాలని పిలుపునిచ్చారు. డాక్టర్ ఆమూరి సుధాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల మేధావులందరూ కూడా ఆలోచించి దేశ విదేశాల్లో కూడా కొనియాడుతున్నారు అన్నారు. ఈ అధ్యయన తరగతులు నేటి సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రజలందరూ కూడా పాల్గొని భారత రాజ్యాంగ విలువలను తెలుసుకోవాలి అన్నారు. భారత రాజ్యాంగ సదస్సులు అక్కడక్కడా ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కూడా భారత రాజ్యాంగం విలువలను తెలియ చెప్పాలన్నారు. పాకాల మండల ఎంఈఓ బాబ్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు చాలా వాక్ స్వాతంత్రపు హక్కు, స్వేచ్ఛ స్వతంత్ర హక్కు సమానత్వ హక్కు, మత స్వాతంత్ర హక్కు దోపిడీ నివారణ హక్కు రాజ్యాంగ పరిహారపు హక్కు సాంస్కృత విద్యాహక్కు, నేటి సమాజానికి పొందుపరిచినటువంటి ఈ ప్రాథమిక హక్కులన్నీ కూడా చాలా చక్కగా వినియోగించుకుంటున్నారని తెలియజేశారు. ఆరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గనక రాజ్యాంగం రాయక పోయి ఉండుంటే పేదవారి బ్రతుకు చాలా దీనావస్థలో ఉండేదని తెలియజేశారు. గ్రంథాలయ అధికారుల రవీంద్రబాబు, ఉపాధ్యాయులు ప్రభు, జ్యోతి వెంకటరత్నం,ఉదయ్, సరస్వతమ్మ పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో కవుల పాత్ర విస్మరించ లేనిది

**విజయవంతంగా విపంచిక పుస్తకావిష్కరణ సభ**



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 20 (నిఘాన్యూస్):** గీతాశ్రమంలో వినూతనంగా ఆహ్లాదకరమైన ప్రకృతిలో, శ్రీకృష్ణుని సన్నిధానంలో ఏర్పాటు చేసిన డాక్టర్ పెరుగు భవాని శంకర్ రచించిన "విపంచిక" ఖండ కావ్యము పుస్తకావిష్కరణ సభ ఆదివారం దిగ్విజయంగా జరిగింది. డాక్టర్ సోమ లక్ష్మీ నరసయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెంగల వీరాంజనేయులు దీప ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కవుల పాత్ర ఎనలేనిదని, రాజు దేశాన్ని పాలిస్తే, కవి ప్రజల మనసుల్ని పాలిస్తాడని వివరించారు. తన చిన్ననాటి మిత్రుడు విపంచిక రచయిత పెరుగు భవానీ శంకర్ గొప్ప దేశభక్తి కలిగిన కవి, వీరు పుట్టుకతోనే భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పునికిపుచ్చుకున్నారని కొనియాడారు. ప్రస్తుతం పాశ్చాత్య వ్యామోహంలో భారతీయ యువత చిక్కుకొని నిర్వీర్యం కావడం కవి సహించలేకపోతున్నాడు.తన రచనల ద్వారా నిద్రాణమైన భారతీయులను మేల్కొలుపుతూ భారతీయ సంస్కృతి, విలువల గొప్పదనాన్ని ఆటవెలది ఛందస్సులో అద్భుతంగా తెలియచేశాడన్నారు. కవిశ్రీ డాక్టర్ బుర్రి సుబ్బారాయుడు యాదవ్ మాట్లాడుతూ భవాని శంకర్ తన జీవితం భారతమాత సేవకే అంకితం చేసి, రెండు కావ్యాలను రచించి భారతీయులను జాగృతం చేసే బాధ్యతను తలదాల్చడం చాలా గొప్ప కార్యంగా భావిస్తున్నానన్నారు. సప్త సంతానాలలో కావ్యం కవికి శాశ్వతమైన కీర్తిని నిలుపుతుందన్నారు. కాల్వ చలపతి పుస్తక సమీక్ష చేస్తూ విపంచిక తనలో భారతీయ ఆత్మను సాక్షాత్కరింప చేస్తుందని, భారతీయ విలువలను మనకందిస్తుందన్నారు. పుస్తక పఠనం జ్ఞాన శిఖరాలను చేరుస్తుందని విపంచికను కొనియాడారు. కవి మాట్లాడుతూ భారతీయత ఓ అద్భుతమైన సైన్స్ అని, భారతీయతను విడువడమంటే వజ్రాలను విడిచి, గాజు ముక్కలను ఎరుకోవడమేనని అన్నారు. ప్రజలు జాతీయవాద భావాలతో దేశాన్ని కాపాడుకోవాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన మారెళ్ళ మల్లిఖార్జున రావు మాట్లాడుతూ భవాని శంకర్ సంస్కార వంతమైన, దేశభక్తి యుతమైన తన భావజాలాన్ని ఈ విధమైన అందరికి అర్థమయ్యే పద్య ఖండకావ్యంగా తీసుకురావడం అభినందనీయమని అన్నారు. కవి వందన సమర్పణతో సభ దిగ్విజయంగా ముగిసింది.

## ఏపీలో పెరిగి పోతున్న అత్యాచారలు

**స్పందించను ప్రభుత్వం,మహిళా మంత్రులు**

**మహిళా కమిషన్ మాజీ చైర్పర్సన్ గజ్జెల వెంకట లక్ష్మి**



**తిరుపతి, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** కడప జిల్లా గోపవరం మండలంలో దారుణం జరిగింది. సెంచురి ప్లైవుడ్ కంపెనీ సమీపంలో ఓ బాలికపై అటవీ ప్రాంతంలో విద్యార్థినికి నిప్పంటించారు. వీటిపై మహిళా కమిషన్ మెంబర్స్ ఎందుకు స్పందించట్లేదు. మహిళా సమస్యలపట్ల మహిళల హక్కుల పట్ల నిరంతరం పనిచేస్తున్న మహిళా కమిషన్ చైర్పర్సన్ ను తొలగించి కనీసం ఎక్కడైనా ఇటువంటి దారుణ ఘటనలు జరిగినప్పుడు కూడా కనీస స్పందన లేని ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. ఇంత దారుణమైన సంఘటనలు జరుగుతూ ఉంటే ఎందుకు మహిళా హెూం మంత్రి ఉండి మహిళా కమిషన్స్ లో మెంబర్స్ ఉండి కూడా ఎందుకు స్పందించట్లేదు. మాజీ ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ గజ్జెల వెంకట లక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు.

## పల్లె పండుగతో గ్రామాల్లో మొదలైన అభివృద్ధి పనులు

**మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి**



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 20, (నిఘా న్యూస్):** పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి పనులు మొదలైనవని మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి తెలిపారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని గోపవరం గ్రామానికి ప్రభుత్వం నుండి గ్రామ పంచాయితీ అభివృద్ధికి విడుదలైన 20 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన పంచాయతీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు అంచనా వేసి వెంటనే నిధులు మంజూరు చేయించి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దె మోషి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, యువ నాయకులు బచ్చల ప్రతాప్, టిడిపి నాయకులు దొడియం సుబ్బారెడ్డి, అల్లాబకాష్, మల్లెల భాస్కర్ రెడ్డి, మిల్లు శ్రీనివాసులు, రామకృష్ణ, ఈశ్వర రెడ్డి, లక్ష్మణ్, పంచాయతీ రాజ్ ఏఈఈ గణేష్, డిఈ లక్ష్మి నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు జీవన జ్యోతి విద్యార్థి ఎంపిక




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** జీవనజ్యోతి పాఠ శాలలో 10 వ తరగతి చదువు చున్న ఎస్.కె.ఆఫి యా అనే విద్యార్థిని ఎస్.జి. ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 17 విభాగంలో వాలీబాల్ పోటీలకు ఎంపిక అయినట్లు జీవనజ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్ అమరనాథ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విద్యార్థినిని పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ తో కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్మాయి పోటీలలో కూడా ఆమె ప్రతిభ కనపరిచి ప్రొద్దుటూరుకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల పిఈటి లు గండి ఆంజనేయులు, సంజీవ్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక

- ఘనంగా గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు
- మేళ తాళాలతో గురువులపై పూల వర్షం కురిపిస్తూ ర్యాలీ



**రామసముద్రం, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** రామసముద్రం నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. రామసముద్రం మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్ 1987 - 88 సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకుని మరలా ఇప్పుడు 37 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం జరిగింది. 10 వతరగతి చదివిన పాఠశాల నుండి ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి కట్టుగా ఎగువ చెక్ పోస్ట్ వరకు ర్యాలీ గా వెళ్లారు.విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పూర్వపు విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. అప్పటి ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, అనంత శేష గోపాల చారి, వరలక్ష్మి,కృష్ణ వేణి మాట్లాడుతూ 37 సంవత్సరాల తరువాత మమ్మల్ని గుర్తు పెట్టు కుని మాకు సన్మానం చేయడం చాలా సంతోషం గా ఉన్నదని మేము మీరు ఉన్నత మైన శిఖరాలకు చేరుకోవాలని మిమ్మల్ని కొట్టామన్నారు.మీరు ఇప్పుడు వివిధ హెూదాల్లో ఉన్నారని, లాయర్లు, డాక్టర్,ఉపాధ్యాయులు, పోలీస్ బిజినెస్,మీడియా రంగంలో, అలాగే పెద్ద పెద్ద రైతులుగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే చాలా సంతోషం గా ఉందన్నారు. ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులను దీవించారు.10వ తరగతి చదివిన విద్యార్థులు వారు అప్పుడు జరిగిన స్మృతులను గుర్తు పెట్టుకుని సంతోషంగా గడిపారు. వారు ఒక్కక్కరు వారి విషయాలను తమ తోటి విద్యా ర్థులతో పంచుకున్నారు.ఉన్నత చదువులు చదువుకొని వివిధ వృత్తులలో ఎదిగి కలుసుకోవడం శుభ దాయకమన్నారు. మేము చదువుకున్న స్కూలుకు ఏదైనా వితరణ చేయాలని పూర్వపు విద్యా ర్థులు తెలిపారు. ఈ కార్యక్రమం నందు హై స్కూల్ టీచర్లు పూర్వ విద్యార్థుల కలయిక 37 సంవత్సరాలు తర్వాత జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో కె.పి వెంకటరమణారెడ్డి,హెూటల్ విజయ్ కుమార్, శ్రీనివాసులు, అల్సర్ భాష,కేవీ వెంకటరమణారెడ్డి, నరేందర్ రెడ్డి, టీచర్ నారాయణస్వామి,మురళి, చంద్రశేఖర్,జయ రెడ్డి, రాజప్ప రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జే.వెంకటరమణ, కాంతారెడ్డి, పాల్గొన్నాపూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధికి కృషి.. మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వం హయాంలో గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేస్తామని మాజీ మండల అధ్యక్షులు నంద్యాల రాఘవరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని సోములవారిపల్లె పంచాయతీ ఈశ్వర రెడ్డి నగర్ గ్రామంలో ఉపాధి హామీ నిధులతో 12 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారన్నారు. అందులో భాగంగా సోములవారిపల్లె గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద సుమారు 12 లక్షలకు భూమి పూజ నిర్వహించామని, మరో 15 లక్షల నిధులు పెన్నా నగర్ లో పనులకు మంజూరు చేశారని వివరించారు. వాటికి సంబంధించి ముందుగా సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గ్రామపంచాయతీలు బలోపేతం చేయాలన్న సంకల్పంతో ఉపాధి హామీ నిధులను గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను పంచాయతీల అభివృద్ధికి కాకుండా పక్కదారి పట్టించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంతి శేఖర్, ఉప సర్పంచ్ కృష్ణా రెడ్డి, వార్డు మెంబర్ గోటూరు వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈఈ గణేష్, డిఈ లక్ష్మినారాయణ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దుర్గా అంజన్, స్థానిక టిడిపి నాయకులు భీమచర్ల రామచంద్రా రెడ్డి, పల్లేటి రామకృష్ణారెడ్డి, ఉలసాల గంగాధర్, పగిడేల సుబ్బారెడ్డి, ఆటో శ్రీను, షామీర్, షరీఫ్, మోహన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమాజాన్ని.. సన్మార్గంలో నడిపించే మార్గదర్శి గురువు

## ఉపాధ్యాయుల కృతజ్ఞతా సభలో మంత్రి సీతక్క



**వరంగల్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని హన్మకొండ టిటిడి కళ్యాణ మంటపం లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం భాషోపాధ్యాయులకు పదోన్నతి కల్పించిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత భాషాంజలి ఆత్మ గౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని సన్మార్గంలో నడిపించే మార్గదర్శి గురువు. తల్లిదండ్రుల తర్వాత అంతటి బాధ్యత చూపే ఆదర్శమూర్తి ఉపాధ్యాయుడు అని తల్లీ తండ్రులు కనిపెంచితే గురువులు పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించి వారిని సన్మార్గం నడిపించే భాధ్యత గురువు తీసుకుంటాడని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే ప్రజా భవన్ కంచెలు తొలిగించినం పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేశాం. 15 వేల మంది పోలీస్ సిబ్బందిని కొత్తగా నియమించాం. 1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశాం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చినం పరీక్షలు నిర్వహించిన నియామక పత్రాలు అందించినం గత 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలెదు. పేపర్ లీకేజిలు చేసి విద్యార్థులతో ఆటలు అడుకున్న గత ప్రభుత్వం యువకుల పట్ల ప్రేమ ఒలక పోయడం నీచమైన బుద్ధి అని నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని కొందరు చూస్తున్నారని వాళ్ళ మాయ మాటలు నమ్మద్దు అని మంత్రి సీతక్క అన్నారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యావేత్తలు ఈ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజా పాలన అందిస్తున్న ఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని సీతక్క అన్నారు. అనంతరం పోలోజు శ్రీహరి రచించిన రాష్ట్ర భక్తి గీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో కంటి వైద్య శిబిరం



**కమలాపురం, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** వైయస్సార్ జిల్లా కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని అడ్డరోడ్డు వద్ద భారతి సిమెంట్ వారి సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మండల పరిధిలోని కంటి కి సంబంధించిన వారు ఉచిత నేత్రాలయంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కమలాపురం మండలంలోని ప్రజలకు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కంటిలో శుక్లాలు ఏర్పడి ఆపరేషన్ అవసరమైన వారికి కడప పుష్పగిరి కంటి వైద్యశాలలో ఉచిత ఆపరేషన్లు చేశారు. ఈ వైద్య శిబిరానికి ఉదయం నుంచి బార్లు తీరిన రోగులు. వైద్య సేవలు అందించిన డాక్టర్ సూర్య ప్రకాష్, డాక్టర్ వినోద్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చొక్కాండ్లపల్లెలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

### ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలిపిన పెద్దిరెడ్డి



**రామసముద్రం, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని చొక్కాండ్లపల్లె పంచాయతీ కి ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవ తో సీసీ రోడ్లు, డ్రైనేజీ మంజూరు చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన పెద్దిరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా గెలిపోంది మొట్ట మొదటి సారి మండల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా పెద్దిరెడ్డి మా పంచాయతీలో డ్రైనేజీ సీసీ రోడ్లు కావాలన్నారు వెంటనే చొక్కాండ్లపల్లె పంచాయతీ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు, చెప్పిన మాటప్రకారం వెంటనే డ్రైనేజి, సీసీ రోడ్లు మంజూరు చేశారు. గ్రామ పెద్దలు గ్రామస్థులు పెద్దిరెడ్డి, డి.నారాయణ, సి.వెంకటరమణ, సి.శ్రీనివాసులు, కెసుబ్రహ్మణ్యం, మునిరత్న, రెడ్డెప్ప రెడ్డి, సోమశేఖర్ రెడ్డి,కేశవరెడ్డి గంగప్ప, మంజునాథ్ తదితరులు ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** గాంధీ పార్కులో ఆదివారం సద్భావన సేవా సమితి మన ప్రజా సేవా సమితి సంయుక్తంగా ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మల్లికార్జునకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో మురికి కాలువలో చెత్తను ప్యాకెట్లుగా చుట్టి కాలంలో వేయడం అలాగే చిన్నచిన్న వ్యాపారస్తులు జ్యూస్ ప్యాకెట్లు టీ కప్పులు కవర్లు అట్టలు ఇవన్నీ మురికి కాలువల్లో వేయడం వలన మురికి నీరు పోలేక దోమలు పట్టణంలో ఎక్కువ ఉత్పత్తి అవుతున్నాయని, పట్టణ ప్రజలు సహకరించి సాయంత్రం పూట గాంధీ రోడ్ లో మున్సిపల్ బండి వస్తుంది చెత్తను బండిలో వేయాలని కోరారు. అలాగే పట్టణంలో కుక్కల బెడద ఎక్కువ ఉన్నందువల్ల వాటి నివారించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. మున్సిపాలిటీ సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, సద్భావన సేవాసమితి గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లా బకాష్, ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, కింగ్ బాషా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఉర్సు గుట్టవద్ద... నరకాసుర వధకు భారీ ఏర్పాట్లు



**వరంగల్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** నరకాసుర వధ ఉత్సవాలు జరుగు ఉర్సు గుట్ట వద్ద గల ప్రదేశములో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ జూపల్లి వెంకటరత్నంకు వినతి పత్రం అందజేశారు. అనంతరం నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి మాట్లాడుతూ ఉత్సావాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పెద్ద ఎత్తున భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలనీ మరుపల్ల రవి కోరారు. ఎస్ హెచ్ ఓ వెంకటరత్నం మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి అవునూరి రామ్మూర్తి కార్యనిర్వాహక కార్యదర్శి వనం కుమార్ ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్ ఆర్గనైజర్ లు దూడే కొమురెల్లి కుండే రాజు మరుపల్ల శివ తౌటం నర్సింహా గౌడ రామ్ కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్ వారియర్స్‌పై జైపూర్ పింక్ పాంథర్స్ విజయం

### జైపూర్ కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ అద్భుత ప్రదర్శన



**హైదరాబాద్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** కెప్టెన్, స్టార్ రైడర్ అర్జున్ దేశ్వాల్ 15 పాయింట్లతో అదరగొట్టడంతో ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌ను జైపూర్ పింక్ పాంథర్స్ జట్టు ఉత్కంఠ విజయంతో ఆరంభించింది. ఆదివారం రాత్రి జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో జైపూర్ 39-34తో బెంగాల్ వారియర్స్‌ను ఓడించింది. అర్జున్‌తో పాటు రైడర్ అభిజీత్ మాలిక్(7 పాయింట్లు) జైపూర్ విజయంలో కీలకంగా నిలిచాడు. బెంగాల్ జట్టులో నితిన్ ధాంకర్(13) సూపర్ టెన్ సాధించగా, మణిందర్ సింగ్(8), కెప్టెన్ ఫజెల్ అత్రాచలి(6) పోరాడినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్‌లో జైపూర్ తన ప్రత్యర్థిని రెండుసార్లు ఆలౌట్ చేసింది.




# మంత్రాలు ఓ మూఢనమ్మకం

## మంత్రాల నేపంతో గ్రామస్తుల దాడి లిగాయపరిచిన వ్యక్తులపై కేసు నమోదు



**తూప్రాన్, అక్టోబర్20 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా కిష్టాపూర్ గ్రామంలో శనివారం మంత్రాలు చేస్తున్నారన్న నెపంతో ముగ్గురిపై దాడి చేసిన అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. స్వామి ఇతని భార్య, అమ్మను అదే గ్రామానికి చెందిన మరో 13 మంది కలిసి క్షుద్ర పూజలు, మంత్రాలు చేస్తున్నారన్న అనుమానంతో చితక బాధడం జరిగింది. బాధితులు తూప్రాన్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. గాయపరిచిన ఒకే కుటుంబానికి చెందిన 13 మంది అయినా కొక్కొండ సత్తయ్య, లక్ష్మణ్, రాములు, బాబు, స్వామి, యాదగిరి, సాయి, నాగమణి, పప్పీ, రాము, అనసూయ, చరణ్, భోగని శంకర్ లపై కేసు నమోదు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శివానందం కిష్టపూర్ గ్రామంలోకి వెళ్లి గ్రామ ప్రజలకు మంత్రాలు అనే అనుమానం ఎవరికి ఉండకూడదని అదంతా ఒక కల్పితమే అని ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడవద్దని గ్రామంలోని ప్రజలకు తూప్రాన్ ఎస్ఐ అవగాహన కల్పించారు.






గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీలోని మెస్‌లో వడ్డించిన చికెన్ బిర్యానీలో కప్ప కనిపించింది. దీంతో ఖంగుతిన్న విద్యార్థులు మెస్ ఇన్‌ఛార్జికి ఫిర్యాదు చేశారు.

- హైదరాబాద్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):

## గాంధీభవన్‌లో మహమ్మద్ రఫీ మ్యూజికల్ నైట్




**హైదరాబాద్, అక్టోబర్ 20 (నిఘా న్యూస్):** సుప్రసిద్ధ గాయకుడు మొహమ్మద్ రఫీ జన్మ శతాబ్దిని (100వ పుట్టినరోజు) పురస్కరించుకుని మధు మ్యూజిక్ అకాడమీ 27వ వార్షికోత్సవ సంధర్భంగా మొహమ్మద్ రఫీ 'మ్యూజికల్ నైట్' ఆదివారం గాంధీ భవన్ ప్రకాశం హాల్ లో జరుపుకుంది. నగరంలోని సంగీత ప్రియులు ఈ వేడుకకు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని మధు మ్యూజిక్ అకాడమీ స్థాపకులు ఎంఎల్ కాంతారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత గాయకులు మొహమ్మద్ రఫీ చిరస్మరణీయ పాటలను హృదయాన్ని తాకేలా పాడి, ప్రేక్షకులను అలరించారు. వేడుక సంతోష భరిత వాతావరణంతో నిండిపోగా, రఫీ అమరమైన పాటలు ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేశాయి. మధు మ్యూజిక్ అకాడమీ కో-ఆర్డినేటర్ సయద్ ఖైసర్ పాల్గొన్నారు.



















Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com